క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్

21-11-2026

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:16

సంచిక: 242

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

జనసేనలోకి 'చేగొండి'!

ప్రముఖ గీత రచయిత అనంత శ్రీరామ్ తల్లిదండ్రులు

పవన్ కళ్యాణ్ అభివృద్ధి నచ్చి చేరినట్లు ప్రకటన



క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: జనసేనలో చేరికలు మొదలయ్యాయి. అందునా సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తుల కుటుంబాలు చేరడం విశేషం. ముఖ్యంగా

- మిగతా 2వ పేజీలో



మోదీ దేశభక్తిని శంకిస్తారా?!

జాతీయ జెండా ఔన్నత్యాన్ని కాపాడిన భారత ప్రధాని

అంతర్జాతీయ వేదికపై ఓ కీలక ఘటన

పిఆర్ స్టంట్ గా చూపుతూ వ్యతిరేక ప్రచారం.. తగదంటున్న విశ్లేషకులు

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్: భారత ప్రధాని నరేంద్ర మోడీ జాతీయ జెండా గౌరవాన్ని కాపాడడం తప్పేనా? అనే ప్రశ్న వినిపిస్తోంది. ఫిలిప్పీన్స్ రాజధాని మనీలా వేదికగా క్వాడ్ అధినేతల సదస్సు జరిగింది. అక్కడ చిన్న ఘటన చోటు చేసుకోగా.. ప్రధాని నరేంద్ర మోడీ సంస్కారవంతమైన పని చేశారు. అయితే దానిపై ఇప్పుడు కొందరు సోషల్ మీడియాలో పనిగట్టుకొని ట్రోలింగ్ కు దిగుతున్నారు.

- మిగతా 3వ పేజీలో

భాగ్యనగరానికి గోదావరి జలాలు!

నగర ప్రజల తాగునీటి అవసరాలకు ప్రత్యేక ప్రాజెక్టు

ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలకు నీరు

అక్కడి నుంచి మూసి నదికి ప్రయత్నం..



క్రైమ్ మిర్రర్, హైదరాబాద్: హైదరాబాదులో తాగునీటి సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సీరియస్గా దృష్టి పెట్టింది. నగరంలో తాగునీటి అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ నీటి వనరులపై ఫోకస్ పెంచింది. గోదావరి జలాల సరఫరాను పెంచేందుకు హైదరాబాద్ జలమండలి పనులు

- మిగతా 2,3వ పేజీలో



తెలుగు రాష్ట్రాల జల రగడ!

మరోసారి కృష్ణా జలాల వివాదం

ఏపీ జలజీవన్ మిషన్ పథకం పై తెలంగాణ అభ్యంతరం

గట్టిగానే తిప్పి కొడుతున్న ఏపీ

కోమటిరెడ్డి ఫ్రస్టేషన్ వెనుక..!

మంత్రి పదవితో పాటు ఆర్థిక కారణాలు

హైదరాబాద్ రోడ్డు కాంట్రాక్టు దక్కలేదన్న ఆవేదన

చూసి చూడనట్టుగా ఏఐసీసీ

రాజగోపాల్ రెడ్డిని పట్టించుకోని కాంగ్రెస్



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

తెలంగాణలో విచిత్ర రాజకీయం నడుస్తోంది. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలు విస్తు గొలుపుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి పై కొండా సురేఖ కుమార్తె అనుచిత వ్యాఖ్యలు చేశారు. వెంటనే ఆమె పదవిని కోల్పోయారు. అయితే ఇప్పుడు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం అదే తరహా వ్యాఖ్యలు చేశారు.

ఏదో అదృష్టం కొద్ది ముఖ్యమంత్రి అయ్యావు.. ఇంకో రెండేళ్లే ఉంటావు.. పండబెట్టి తొక్కుతా అనడానికి నువ్వేం ముఖ్యమంత్రివి? నీది ఏం భాష? అంటూ ఏకంగా సీఎం రేవంత్ రెడ్డిని ఏక వచనంతో సంబోధిస్తూ.. ఆయన చేసిన సంచలన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. అయితే రాజగోపాల్ రెడ్డి తీరు చూస్తుంటే రోజురోజుకు తీవ్ర అసహనానికి గురవుతూ..

- మిగతా 2వ పేజీలో



బాడీ షేమింగ్ పాలిటిక్స్!

రేవంత్ శరీర ఆకృతులపై విమర్శలు

కేటీఆర్ నోటి నుంచి రాకూడని మాటలు

ఆత్మ విమర్శ చేసుకుంటే మంచిది

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

తెలంగాణ రాజకీయాలు హీటెక్కుతున్నాయి. వ్యక్తిగత విమర్శలు పెరుగుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ ప్రెస్టేట్ అవుతున్నారు. విధానపరంగా విమర్శించాల్సింది పోయి బాడీ షేమింగ్ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి శారీరక ఎత్తును ఉద్దేశిస్తూ తాజాగా ఆయన మరిన్ని వ్యక్తిగత విమర్శలు చేశారు. వాడు చిన్నగా ఉన్నాడు కానీ మా ముఖ్యమంత్రి రా భయ్.. నూకేయకుర్రి జరా.. ఈయన ఏమన్నా పెద్ద ఆరు ఫీట్లు ఉన్నాడా? అంటే అంత కూడా లేడు అంటూ కేటీఆర్ చేసిన కామెంట్స్ విపరీతంగా వైరల్ అవుతున్నాయి.

- మిగతా 3వ పేజీలో

తమిళనాడు నుంచి ఏపీకి లీక్!

పారిశ్రామిక పెట్టుబడుల విషయం బయట పెట్టారని అధికారులపై వేటు

వారిని ఏపీలో పునర్నియామకం చేశారని ప్రచారం

ఎంత మాత్రం నిజం లేదంటున్న రెండు రాష్ట్రాల అధికారులు

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్: తమిళనాడు ప్రభుత్వ పెట్టుబడుల ప్రోత్సాహక సంస్థ గైడెన్స్ సమాచారాన్ని 15 మంది అధికారులు ఏపీకి లీక్ చేశారని జరుగుతున్న ప్రచారం

- మిగతా 2వ పేజీలో



ఆ రెండు పథకాలు వాయిదా!

సిద్దిపేట వేదికగా ఇందిరమ్మ బీమా పథకం

కోటి మంది చీరల పంపిణీ ఈనెల 26 కు వాయిదా

విడిగా కొత్త చేయూత పింఛన్ల పంపిణీ

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో : తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ.. కొత్త చేయూత పింఛన్ల జమను వాయిదా వేసింది. వాస్తవానికి గురువారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీ, చేయూత పెన్షన్ల విడుదల కార్యక్రమాన్ని సిద్దిపేట

- మిగతా 2వ పేజీలో

ఏపీలో కొలువుదీరిన జడ్పీ చైర్మన్లు!

22 చోట్ల టిడిపి, నాలుగు చోట్ల జనసేన, బిజెపి ఒక్కచోట బాధ్యతలు

కూటమిలో సవ్యంగా పదవి పంపకాలు

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో : ఏపీలో కూటమి మరో పొలిటికల్ సక్సెస్ సాధించింది . మూడు పార్టీల మధ్య జిల్లా పరిషత్ చైర్మన్ ల పంపకం సజావుగా పూర్తయింది. దీంతో 27 జిల్లాల్లో కూటమి నేతలు జిల్లా పరిషత్ చైర్మన్లుగా

- మిగతా 2వ పేజీలో



మళ్లీ ఎన్విడియా సీఈవోగా జెన్సన్ హువాంగ్!

వివాహేతర సంబంధం, చైనాకు ఏఐ చిప్ లు విక్రయించారనే ఆరోపణలతో వేటు

తాజాగా క్లీన్ చీట్ ఇచ్చిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్



క్రైమ్ మిర్రర్, ఇంటర్నేషనల్ డెస్క్: అగ్ర నేత అధిపతి డోనాల్డ్ ట్రంప్ భిన్నంగా స్పందిస్తుంటారు. భిన్నంగా వ్యవహరిస్తుంటారు. ప్రపంచ టెక్ దిగ్గజం ఎన్విడియా మాజీ సీఈవో జేన్సన్ హువాంగ్ పదవీ విరమణ కు దారి తీసిన సంచలన వివాదంలో ట్రంప్ చాలా స్పష్టతతో ఉన్నారు. చైనాకు చెందిన అలీస్ హువాంగ్ అనే మహిళతో జెన్సన్ హువాంగ్ కు ఉన్న వివాహేతర సంబంధం,



ఆ రెండు పథకాలు వాయిదా!



(మొదటి పేజీ తరువాయి)

వేదికగా సీఎం రేవంత్ చేతుల మీదుగా నిర్వహించాలని చూసింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వాయిదా వేసింది. ఇందిరమ్మ చీరల పంపిణీతోపాటు కొత్త చేయూత పింఛన్ల జమను విడిగా నిర్వహించాలని నిర్ణయించింది. అందుకే ఈనెల 26 కు వాయిదా వేసింది. ఆరోజు భారత రాజ్యాంగ దినోత్సవం. అదే రోజు కోటి మంది మహిళలకు చీరల పంపిణీ తో పాటు 4,63,857 మందికి చేయూత పెన్షన్ల నిధులను వారి బ్యాంకు ఖాతాలో జమ చేయనుంది. చీరల పంపిణీ..: ఇందిరమ్మ జయంతి సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ అనేది జరుపుతూ వస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ ఏడాది మహిళలకు చిలకపచ్చ చీరలను తయారు చేయించగా.. ఇప్పటికే అవి జిల్లాలకు చేరాయి. పింఛన్ పత్రాల పంపిణీ కూడా పూర్తయింది. ఈ రెండింటిని సిద్దిపేట వేదికగా సీఎం రేవంత్ ప్రారంభిస్తారని తొలిత నిర్ణయించారు. కానీ ఇప్పుడు ఆ షెడ్యూల్ మార్చారు. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం ఈరోజు ఇందిరమ్మ కుటుంబ జీవిత పథకానికి శ్రీకారం చుట్టింది. సిద్దిపేట వేదికగా ఈ కొత్త పథకాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. దాదాపు 500 కోట్ల రూపాయలకు పైగా నిధులకు సంబంధించిన పనులకు సైతం శ్రీకారం చుట్టారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేస్తూ.. పేద కుటుంబానికి ఆర్థికంగా భరోసా ఇచ్చే ఇందిరమ్మ బీమా పథకాన్ని రేవంత్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది..

గేమ్ చేంజర్ గా..

వాస్తవానికి ఇందిరమ్మ బీమా పథకం గేమ్ చేంజర్ గా మారుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. గులాబీ పార్టీ అగ్రనేత హరీష్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట నుంచి వ్యూహాత్మకంగా ప్రారంభిస్తుంది. కానీ ఇదే వేదికపై కోటి మంది మహిళలకు చీరల పంపిణీ, ఆపై చేయూత కొత్త పింఛన్లు అందిస్తారని అంత భావించారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటుతోంది. ప్రతి సంక్షేమ పథకాన్ని విడివిడిగా ప్రారంభించి ప్రజల్లోకి వెళ్లాలని చూస్తోంది రేవంత్ సర్కార్. అందుకే కొత్త చీరల పంపిణీ ఈనెల 26 కు వాయిదా వేసింది. అదే సమయంలో కొత్త పింఛన్ల పంపిణీ వేదికను కూడా మార్చనుంది. మొత్తానికైతే ప్రభుత్వం గట్టి పట్టుదలతో ముందుకు వెళుతోందని అర్థం అవుతోంది.

ఏపీలో కొలువుదీరిన
జడ్పీ చైర్మన్లు!

పదవీ బాధ్యతలు చేపట్టారు. మూడు పార్టీల మధ్య ఏకాభిప్రాయంతో పదవుల సర్దుబాటు జరగడం విశేషం. పరిషత్ ఎన్నికల్లో భాగంగా.. 28 జిల్లాలకు గాను 27 చోట్ల కూటమి అభ్యర్థులే గెలిచారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక్క అల్లూరి సీతారామరాజు జిల్లాకే పరిమితం అయింది. దీంతో మిగతా 27 జడ్పీ లకు సంబంధించి అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులను మూడు పార్టీలకు సర్దుబాటు చేశారు. 22 జడ్పీ చైర్మన్లు, 20 వైస్ చైర్మన్ పోస్టులు టిడిపికి దక్కాయి. నాలుగు జడ్పీ చైర్మన్ పోస్టులు, ఐదు వైస్ చైర్మన్లు జనసేనకు దక్కాయి. బిజెపికి ఒక జడ్పీ చైర్మన్, రెండు వైస్ చైర్మన్ లను కేటాయించారు.

బాధ్యతలు స్వీకారం..

రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో జడ్పీ చైర్మన్ ల తో పాటు వైస్ చైర్మన్లు తమ బాధ్యతలను స్వీకరించారు. పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, అనకాపల్లి, కాకినాడ జడ్పీలు జనసేన కు కేటాయించారు. కృష్ణా జిల్లా జడ్పీని బిజెపి కి కేటాయించారు. మరోవైపు విజయనగరం నుంచి మజ్జి సిరి సహస్ర, విశాఖ నుంచి గాడు అలివేణి, పోలవరం నుంచి వంతల రాజేశ్వరి, తూర్పుగోదావరి నుంచి కాడ పద్మ, అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి గొల్లపల్లి అమూల్య, పశ్చిమగోదావరి జిల్లా నుంచి ఇందుకూరి రామకృష్ణంరాజు, ఏలూరు నుంచి చింతమనేని సాయి నవ్య శ్రీ,, ఎన్టీఆర్ జిల్లా నుంచి కోట పుల్లమ్మ, గుంటూరు నుంచి ధార అరుణ, పల్నాడు నుంచి పుచ్చకాయల రమాదేవి, బాపట్ల నుంచి పుషడాపు రోహిణి, ప్రకాశం నుంచి కొక్కిలిగడ్డ ప్రభాకర్ రావు, మార్కాపురం నుంచి కందుల రామిరెడ్డి, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నుంచి పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కర్నూలు నుంచి చూడి ఉలిగయ్య, నంద్యాల నుంచి షేక్ బృహముద్దీన్, అనంతపురం నుంచి గంజి నాగరాజు, సత్యసాయి జిల్లా నుంచి పరిటాల శ్రీరామ్, వైయస్సార్ కడప జిల్లా నుంచి కొత్త నరసింహారెడ్డి, అన్నమయ్య జిల్లా నుంచి సుగవాసి ప్రసాద్ బాబు, తిరుపతి జిల్లా నుంచి హేమలత, చిత్తూరు జిల్లా నుంచి మాధలం శైలజ జిల్లా పరిషత్ చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ నుంచి ఎంపికయ్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక్క అల్లూరి సీతారామరాజు జిల్లాకు మాత్రమే పరిమితం అయింది.

జనసేనలోకి 'చేగొండి'!

తెలుగు పాటల రచయితగా అనంత శ్రీరామ్ తల్లిదండ్రులు జనసేన పార్టీలో చేరడం గమనార్హం. అనంత శ్రీరామ్ ది పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు సమీపంలోని దొడ్డిపట్ల. చాలా ఏళ్లుగా సినీ గేయ రచయితగా స్థిరపడ్డారు అనంత్ శ్రీరామ్. ఎన్నెన్నో విజయవంతమైన సినిమాలకు పాటలను అందించారు. సినీ పరిశ్రమలో కూడా మంచి పేరు ఉంది. బుల్లితెర హోస్ట్ గా కూడా వ్యవహరిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో.. తన తల్లిదండ్రులకు తీసుకొచ్చి జనసేన సభ్యత్వం ఇప్పించారు. జనసేన నేతలు అనంత్ శ్రీరామ్ కుటుంబ సభ్యులను సాదరంగా ఆహ్వానించారు.

సర్పంచ్ బరిలో..

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా దొడ్డిపట్ల సర్పంచ్ బరిలో అనంత శ్రీరామ్ తల్లి ఉమారాణి నిలిచారు. అనంత శ్రీరామ్ తండ్రి చేగొండి వీర వెంకట సత్యనారాయణ మూర్తి, ఉమా రాణి దంపతులు జనసేన పార్టీని ఆశ్రయించారు. తమకు మద్దతు తెలపాలని కోరారు. ఏకగ్రీవ దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ తరుణంలో జనసేన పార్టీలో చేరితే అధికార కూటమిపరంగా అభివృద్ధి చేసుకోవచ్చని భావించి.. జనసేనలో చేరినట్లు అనంత శ్రీరామ్ తెలిపారు. పవన్ కళ్యాణ్ పనితీరు, ఆయన గ్రామాల పట్ల చూపిస్తున్న శ్రద్ధ చూసి తన భర్తతో కలిసి జనసేన పార్టీలో చేరినట్లు ఉమారాణి తెలిపారు.

హరి రామ జోగయ్యకు సమీప బంధువు..

అనంత శ్రీరామ్ కు చేగొండి హరి రామ జోగయ్య సమీప బంధువు. వరుసకు పెదనాన్న అవుతారు. ప్రాథమిక విద్య స్వగ్రామం దొడ్డిపట్లలో పూర్తి చేశారు. విజయవాడలో ఇంటర్, బాపట్లలో ఇంజనీరింగ్ కళాశాలలో చేరారు. బీటెక్ మూడో సంవత్సరంలోనే సినీ గేయ రచయితగా స్థిరపడాలని భావించి అటువైపు అడుగులు వేశారు. వాస్తవానికి 12 ఏళ్ల వయసులోనే ఆయన పాటలు రాయడం ప్రారంభించారు. ఆయనకు గురు వంతు ఎవరూ లేకపోవడం విశేషం. తొలిసారిగా కాదంటే అవుననిలే చిత్రంతో అవకాశం లభించింది. చిరంజీవి అందరివాడు చిత్రంతో మంచి గుర్తింపు లభించింది. 2017లో ఏపీ ప్రభుత్వం నుంచి కళా రత్న పురస్కారం అందుకున్నారు. అంతకుముందు నంది పురస్కారం అందుకున్నారు. ఉత్తమ గీత రచయితగా సైమా అవార్డులు సైతం అందుకున్న ఘనత ఆయనది. ప్రస్తుతం బుల్లితెరలో అనేక కార్యక్రమాల్లో సైతం హోస్టుగా కనిపిస్తున్నారు.

తమిళనాడు నుంచి
ఏపీకి లిక్!



(మొదటి పేజీ తరువాయి)

సంచలనంగా మారింది. ఈ కారణం తోనే ఆ పదిహేను మందిని విధులనుంచి తొలగించారన్న వార్త దక్షిణాది పారిశ్రామిక, రాజకీయ వర్గాల్లో దుమారం రేపుతోంది. వివిధ అంతర్జాతీయ కంపెనీలు, తమిళనాడు పరిశ్రమల శాఖ మధ్య జరిగిన పెట్టుబడుల చర్చలకు సంబంధించిన అత్యంత గృహ్యమైన సమాచారం పురుగు రాష్ట్రమైన ఏపీకు లీక్ అయిందన్న అనుమానం తోనే వారిపై వేటు పడిందని కామెంట్స్ వినిపిస్తున్నాయి. అక్కడితో ఆగకుండా ఆ తొలగించిన 15 మందిలో ముగ్గురు అధికారులు ఏపీ ప్రభుత్వ ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డ్ మెంట్ కీలక విభాగాల్లో బాధ్యతలు చేపట్టారు అన్న ప్రచారం మరింత చర్చకు దారితీసింది. దక్షిణాది రాష్ట్రాల మధ్య పెట్టుబడుల ఆకర్షణలు తీవ్ర పోటీ నెలకొన్న తరుణంలో ఈ పరిణామం సంచలనంగా మారింది.

తాత్కాలిక ఉద్యోగులే..

ఈ విషయంలో తమిళనాడు బిజినెస్, పారిశ్రామిక వర్గాల్లో వేరే భావన ఉంది. ఇలా జరుగుతున్న ప్రచారంలో ఎంత మాత్రం వాస్తవం లేదని తెలుస్తోంది. గైడెన్స్ తమిళనాడులో పనిచేసే వారిలో అత్యధికులు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులు కాదని.. నిపుణులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమించారని.. తమిళనాడులో కొత్త ప్రభుత్వం కొలువు తీరాక పాలనాపరమైన మార్పులు, నాయకత్వ బదిలీలు జరిగాయి. పాత ప్రభుత్వ హయాంలో నియమితులైన ఈ నిపుణులను కొత్త నాయకత్వం కింద పని చేయడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. అందుకే చాలామంది ఆ సంస్థలో పనిచేయలేక స్వచ్ఛందంగా బయటకు వచ్చారు. దీనినే కొందరు రాజకీయ కోణంలో డేటా లీక్ వేటుగా చిత్రీకరిస్తున్నారన్న వాదన బలంగా వినిపిస్తోంది.

పారదర్శకంగానే కంపెనీలు..

సాధారణంగా కంపెనీలు పారదర్శకంగానే ప్రయత్నాలు చేస్తాయి. తమకు ఎక్కడ అనుకూలంగా ఉంటే అక్కడ పరిశ్రమలను ఏర్పాటు చేస్తాయి. పెట్టుబడులు పెడతాయి. రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి రహస్యంగా లీక్ చేయడానికి అక్కడ అంతటి రహస్యాలు ఉండవు. ఏదైనా ఒక బహుళ జాతి సంస్థ భారత్ లో పెట్టుబడి పెట్టాలని భావించినప్పుడు.. ఆ కంపెనీ ప్రతినిధులు స్వయంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో సమాంతరంగా సంప్రదింపులు జరుపుతారు. ఏ రాష్ట్రం మెరుగైన మౌలిక వసతులు, రాయితీలు, వేగవంతమైన అనుమతులు ఇస్తుందో అటువంటి రాష్ట్రాన్ని ఎన్నుకుంటాయి తప్ప.. ఒక రాష్ట్రంలోని కిందిస్థాయి అధికారులు సమాచారం చెబితేనే మరో రాష్ట్రానికి కంపెనీలు తరలి వెళ్తాయి అనుకోవడం అవాస్తవమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

తెలుగు రాష్ట్రాల జల రగడ!



క్రైమ్ మిర్రర్, జనరల్ డెస్క్: మరోసారి కృష్ణా జలాల వివాదం ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య రాజుకుంది. పల్నాడు జిల్లా పరిధిలోని నాగార్జునసాగర్ కుడి కాలువ దిగువన, సాగర్ టెయిల్ పాండ్ సమీపంలో ఏపీ ప్రభుత్వం చేపట్టిన తాగునీటి సరఫరా పథకం పై తెలంగాణలో రాజకీయ దుమారం రేగింది. తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ, పాలనాపరమైన చర్చకు దారితీసింది. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకమైన జలజీవన్ మిషన్ కింద పల్నాడు, ప్రకాశం, గుంటూరు జిల్లాలోని ఫ్లోరైడ్, తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న గ్రామాలకు సురక్షిత మంచినీటిని అందించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది. అయితే తమ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసేలా ఏపీ అక్రమంగా నిర్మాణాలు చేపడుతోందని తెలంగాణ నీటిపారుదల శాఖ ఆరోపిస్తుండడంతో ఈ అంశం కృష్ణా నది యాజమాన్య బోర్డు ముందుకు చేరింది.

విభజన హామీల్లో భాగంగా..

2014లో రాష్ట్ర విభజన జరిగింది. ఏపీ పునర్విభజన చట్టం 2014 ప్రకారం కృష్ణా నదిపై రెండు రాష్ట్రాలు ఎలాంటి కొత్త ప్రాజెక్టులు లేదా నీటి తరలింపు పనులు చేపట్టాలన్నా కృష్ణా నది యాజమాన్యం బోర్డ్, ఆంధ్ర తెలంగాణ అనుమతులు తప్పనిసరి అని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. నాగార్జునసాగర్ దిగువున ఏపీ నిర్మిస్తున్న ఈ ఇంటెక్ వెల్, పంపింగ్ స్టేషన్ పనులకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదికను బోర్డుకు సమర్పించలేదని.. ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండానే పనులు వేగవంతంగా కొనసాగిస్తున్నారని తెలంగాణ అధికారులు చెప్పుకొస్తున్నారు. తాగునీటి అవసరాల పేరుతో నిర్మిస్తున్న ఈ పథకం ద్వారా భవిష్యత్తులో సాగునీటి అవసరాలకు కూడా జలాలను మళ్లించే ప్రమాదం ఉందని.. దీనివల్ల దిగువనం ఉన్న ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాల ఆయకట్టుకు నష్టం వాటిల్లుతుందని తెలంగాణ నేతలు ఆందోళన చెందుతున్నారు.

ఏపీ గట్టి వాదనలు..

అయితే తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలను ఏపీ జలవనరుల శాఖ అధికారులు గట్టిగానే తిప్పి కొడుతున్నారు. ఇది సాగునీటి ప్రాజెక్టు కాదని.. కేవలం ప్రజల దాహార్తిని తీర్చడానికి కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న జలజీవన్ మిషన్ తాగునీటి పథకం మాత్రమేనని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అంతర్రాష్ట్ర జలవివాదాలు ట్రిబ్యునల్ నిబంధనల ప్రకారం.. తాగునీటి అవసరాలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని.. తమకు కేటాయించిన నికర జలాల వాటా నుంచే ఈ నీటిని వినియోగించు కుంటున్నామని ఏపీ అధికారులు వివరిస్తున్నారు. పైగా జలజీవన్ మిషన్ లాంటి కేంద్ర ప్రభుత్వ తాగునీటి పథకాలకు కేంద్ర జల శక్తి శాఖ ఆమోదం ఉంటుందని.. అటువంటి ప్రజావసరాల పనులకు ప్రత్యేక సాగునీటి ప్రాజెక్టుల తరహా అనుమతులు అవసరం లేదనే వాదనను ఏపీ వినిపిస్తోంది.

పరిశీలనకు సిద్ధం..

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న ఈ వివాదం పై స్పందించిన కృష్ణా నది యాజమాన్య బోర్డ్, రెండు రాష్ట్రాల వాదనలను పరిగణలోకి తీసుకుని క్షేత్రస్థాయి పరిశీలనకు సిద్ధమవుతోంది. గతంలోనూ పాలమూరు– రంగారెడ్డి, దిండి ఎత్తిపోతల పథకాల విషయంలోనూ ఏపీ అభ్యంతరాలు తెలపగా.. రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో తెలంగాణ సుప్రీంకోర్టు, ఎన్జిటి వరకు వెళ్ళింది. ఇప్పుడు నాగార్జునసాగర్ వద్ద జరుగుతున్న తాగునీటి పనులపై తెలంగాణ ఫిర్యాదు చేయడంతో.. బోర్డు నిబంధనల ప్రకారం తాగునీటి పథకాలకు ఉండే మినహాయింపులు ఏమిటి? ఈ పనులకు కేంద్ర జల సంఘం అనుమతి అవసరమా? లేదా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

కోమటిరెడ్డి ఫ్రస్టేషన్ వెనుక..!



సొంత ప్రభుత్వం పైనే తిరుగుబాటు బావుటా ఎగురవేస్తున్నారని అర్థం అవుతుంది. అసెంబ్లీ ఎన్నికల ముందు తనకు మంత్రి పదవి ఇస్తామని అధిష్టానం హామీ ఇచ్చి మోసం చేసిందని ఆయన ఆవేదన చెందుతున్నారు. ఇప్పట్లో క్యాబినెట్లో చోటు దక్కే అవకాశం లేదని తేలిపోవడంతోనే ఆయన ప్రశాంతంగా ఉండలేకపోతున్నారని అర్థం అవుతోంది.

రేడియల్ రోడ్ల నిర్మాణ టెండర్..

అయితే రాజగోపాల్ రెడ్డి ఇంతలా రగిలిపోవడానికి ప్రధాన కారణం కేవలం మంత్రి పదవి మాత్రమే కాదు. బలమైన ఆర్థిక, వ్యాపార కారణాలు కూడా ఉన్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవల హైదరాబాద్ లోని 3300 కోట్ల రూపాయలతో చేపడుతున్న రేడియల్ రోడ్ల నిర్మాణ టెండర్ విషయంలో.. తమ కుటుంబానికి చెందిన సుశీ ఇన్ఫ్రా సంస్థను ప్రభుత్వం పక్కన పెట్టిందని.. ఇతర కాంట్రాక్టులు కూడా తమకు రాకుండా అడ్డుకుంటున్నారని ఆయన బహిరంగంగానే ఆరోపించి న్యాయ పోరాటానికి దిగారు. ఒకవైపు మంత్రి పదవి రాకపోవడంతో రాజకీయంగా.. పనులు దక్కకపోవడంతో వ్యాపార పరంగా తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు రాజగోపాల్ రెడ్డి.

ఇప్పుడు కొత్త అస్త్రంతో..

తాజాగా మునుగోడు నియోజకవర్గానికి నిధులు కేటాయింపులు వివక్ష అనే సెంటిమెంట్ అస్త్రాన్ని బయటకు తీసి.. ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలన్నది రాజగోపాల్ రెడ్డి ఆలోచన. కొడంగల్ కు 20వేల కోట్లు ఇచ్చుకుంటూ.. ఫ్లోరైడ్ విడత మునుగోడుకు కనీసం 500 కోట్లు కూడా ఇవ్వడం లేదనేది ఆయన వాదన. పింఛన్ల పెంపు, రైతు బంధు అమలులో ప్రభుత్వం విఫలమైందని ప్రతిపక్ష నేత తరహాలో సొంత సర్కార్ని ఇబ్బందుల్లో పెడుతున్నారు రాజగోపాల్ రెడ్డి.

కాంగ్రెస్ భిన్న స్పందన..

అయితే ఈ స్థాయిలో రాజగోపాల్ రెడ్డి విమర్శలు చేస్తున్న ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పెద్దగా పట్టించుకోవడం లేదు. టిపిసిసి నాయకత్వం ఆయనపై ఎలాంటి క్రమశిక్షణా చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా లేకపోవడం రాజకీయ పరిశీలకులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇటీవల నిధుల విషయంలో కాస్త స్వరం పెంచిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పై టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. హెచ్చరికలు జారీ చేశారు. కానీ అంతకుమించి అన్నట్టు విమర్శలు చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విషయంలో మాత్రం పిసిసి పూర్తిగా మౌనం వహిస్తుండడం విశేషం. రాజగోపాల్ రెడ్డిని సంతృప్తి పరచడం అసాధ్యం కాంగ్రెస్ నేతలకు తెలుసు. మంత్రి పదవి ఇస్తే హోం మినిస్టర్ కావాలంటారు. అది కూడా చేస్తే కాంట్రాక్టులు అంటారు. అందుకే ఏఐసీసీ నాయకత్వం సైతం ఆయన విషయంలో లైట్ తీసుకుంటున్నట్లు ప్రచారం నడుస్తోంది.

బాడీ షేమింగ్ పాలిటిక్స్!

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఇక్కడ కేటీఆర్ అర్థం చేసుకోవాల్సింది ఒకటి ఉంది. కిందిస్థాయి నుంచి ఎదిగి రేవంత్ సీఎం అయ్యాడు అనే విషయాన్ని గ్రహించుకోవాలి.

ప్రజాస్వామ్యంలో సహజం..

ప్రజాస్వామ్యంలో రాజకీయ విభేదాలు, విధానపరమైన విమర్శలు సహజం. అయితే ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి శారీరక ఆకృతిని ప్రస్తావిస్తూ మాట్లాడడం నాయకుల స్థాయికి తగదు. రాజకీయాల్లో ఒక నాయకుడి సమర్థతకు, నాయకత్వ లక్షణాలకు శారీరక ఎత్తు ఎప్పటికీ కొలమానం కాదు. కేవలం పొడుగు మాత్రమే నాయకత్వాన్ని అర్హత అయివుంటే.. సామాన్య కుటుంబం నుంచి వచ్చి నేడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన రేవంత్ రెడ్డి ఆ పదవిని చేపట్టేవారు కాదు. కేటీఆర్ స్వయంగా ప్రస్తావిస్తున్నట్టుగా ఏ పోలీస్ వ్యవస్తా అయితే ముఖ్యమంత్రిని తోసేసిందంటూ ఆయన యద్దేవా చేస్తున్నారో.. నేడు అదే రాష్ట్ర పోలీసు యంత్రాంగం మొత్తం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పని చేస్తోంది. అధికారం అనేది శారీరక బలం లేదా ఆకృతి వల్ల కాకుండా.. ప్రజలు ఇచ్చిన తీర్పు, పాలనా దక్షత వల్ల వస్తుందని సత్యాన్ని ఈ పరిణామం స్పష్టం చేస్తుంది.



సులభం కావచ్చు కానీ..

బాడీ షేమింగ్ చేయడం సులభమైన పని కావచ్చు. ఇతరులను ఉద్దేశించి పొట్టోడు అనడం లేదా శారీరక లోపాలను, ఆకృతిని ఎత్తిచూపుతూ బాడీ షేమింగ్ చేయడం చాలా సులభమైన పని. క్షణికావేశంలో లేక సభల్లో చప్పట్ల కోసమో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల రాజకీయ ప్రసంగాల్లోని హుందాతనం దెబ్బతింటుంది. విదేశాల్లో చదువుకుని, ఆధునిక ఆలోచనలు కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందిన కేటీఆర్ వంటి నేతల నుంచి సమాజం ఎంతో పరిణితితో కూడిన విమర్శలను ఆశిస్తుంది. వ్యక్తిగత ఆకృతిని అపహాస్యం చేయడం వల్ల ప్రత్యర్థులపై పై చేయి సాధించలేమని.. పైగా విమర్శించే వారి స్థాయిని తగ్గిస్తుంది అన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలి. అదే సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ఇతరత్రా అంశాలు చాలా ఉన్నాయి. వాటి చుట్టూ విమర్శనాత్మక వ్యాఖ్యలు చేస్తే బాగుంటుంది కానీ.. వ్యక్తిగత అంశాల జోలికి వెళ్లక పోవడమే ఉత్తమం.

భాగ్యనగరానికి గోదావరి జలాలు!



నగర ప్రజల తాగునీటి అవసరాలకు ప్రత్యేక ప్రాజెక్టు వేగవంతం చేసింది. అందులో భాగంగా ఘన్పూర్ వద్ద చేపట్టిన పైప్ లైన్ అనుసంధాన పనులను పూర్తి చేసింది. దీంతో రోజు అదనంగా 40 మిలియన్ గ్యాలన్ల గోదావరి నీటిని హైదరాబాద్కు తరలించనున్నారు. మరోవైపు రూ.7360 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, ఫేజ్-3 పనులు కూడా కొనసాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా మల్లన్న సాగర్ నుంచి మొత్తం 20 టీఎంసీల నీటిని నగరానికి తీసుకురావాలని ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది.

దుర్భిక్షం నేపథ్యంలో..

ఎల్ నినో ప్రభావంతో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. హైదరాబాద్ నగరంలో తాగునీటి అవసరాలు పెరుగుతున్నాయి. చాలా ప్రాంతాల్లో నీటి లభ్యత లేదు. అందుకే ప్రభుత్వం ప్రత్యామ్నాయ నీటి వనరులపై దృష్టి పెట్టింది. నగరానికి గోదావరి జలాల సరఫరాను పెంచేందుకు నిర్ణయించగా.. అందుకు సంబంధించిన పనులు పూర్తయ్యాయి. ఒక్క భాగ్యనగరంలో మాత్రమే కాదు రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితి అలానే ఉంది. అయితే హైదరాబాద్ నగరానికి నీటిని అందించే సింగూరు, మంజీరా జలాశయాల్లో కూడా నీటి నిల్వలు తగ్గుతున్నాయి. దీంతో రానున్న రోజుల్లో నగరంలో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ప్రజల్లో కూడా ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ పరిస్థితిని ముందుగానే అంచనా వేసిన రాష్ట్ర ప్రభుత్వం గోదావరి జిల్లాలను అదనంగా తరలించే ఏర్పాట్లను వేగవంతం చేసింది.. గన్ పూర్ వద్ద ఇప్పటికే కొనసాగుతున్న పైప్ లైన్ అనుసంధాన పనులను త్వరగా పూర్తిచేసి నగరానికి నీటిని అందించే ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు.

పైప్ లైన్ కీలకం..

గోదావరి జలాలను భాగ్య నగరానికి తరలించడంలో పైప్ లైన్ అనుసంధానం అత్యంత కీలకంగా మారింది. అందుకే రహదారుల క్రాసింగ్ పనులను ముందుగా పూర్తి చేసారు. పైపుల తయారీ, రవాణా,, ట్రెంచింగ్, పైపుల ఏర్పాటు, వెల్డింగ్, జాయింటింగ్ వంటి పనులు ఒకదాని తర్వాత మరొకటి కాకుండా సమాంతరంగా నిర్వహిస్తున్నారు. ఎందుకోసం మిషన్ భగీరథ, అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకున్నారు. అవసరం అనుకుంటే ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న పనులను తాత్కాలికంగా నిలిపివేసి.. అక్కడ యంత్రాలతో పాటు సిబ్బందిని అత్యవసర పనులకు మళ్ళించారు. దీంతో పనులు కొలిక్కి వస్తున్నాయి.

మంచి ఫలితాలు..

నగరంలో తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు తీసుకుంటున్న ఈ నిర్ణయాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ప్రధానంగా నగరంలోని ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలను నింపి.. మూసీ నదికి తిరిగి నీటి ప్రవాహాన్ని అందించాలనే లక్ష్యంతో గోదావరి జలాల తరలింపు ప్రాజెక్టును చేపడుతున్నారు. అందులో భాగంగా భారీ పైప్ లైన్లు, నీటి శుద్ధి కేంద్రాలు, కేంద్రాలు, పంపింగ్ వ్యవస్థల నిర్మాణం చేపట్టారు. కాగా హైదరాబాద్ మహానగర ప్రాంత అభివృద్ధి శాఖ పరిధిలో, హెచ్ఎం డబ్ల్యు.ఎస్ఎస్బీ ఆధ్వర్యంలో అమలవుతున్న ఈ పనులకు సంబంధించి ప్యాకేజీ టు పై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకం ద్వారా మల్లన్న సాగర్ నుంచి మొత్తం 20 టీఎంసీల గోదావరి జలాలను తరలించాలని ప్రణాళిక రూపొందించారు. అందులో 17.50 టీఎంసీలను హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల తాగునీటి అవసరాలకు వినియోగించనున్నారు. మిగిలిన 2.5 జీరో టీఎంసీలను ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలను నింపడంతో పాటు మూసీ నది పునరుజ్జీవనానికి కేటాయించారు. పెరుగుతున్న నగర జనాభాకు భవిష్యత్తులో తగినంత తాగునీరు అందించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశాల్లో ఒకటి.





మళ్లీ ఎన్విడియా సీఈవోగా
జెన్సన్ హువాంగ్!

(మొదటి పేజీ తరువాయి)

వివాహేతర సంబంధం, చైనాకు ఏఐ చిప్ లు విక్రయించారనే ఆరోపణలతో వేటు నిషేధిత ఏఐ చిప్ లను చైనాకు అక్రమంగా విక్రయించారని తీవ్ర ఆరోపణలతో ఇటీవల ఆయన ఎన్విడియా బాధ్యతల నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. అయితే ఈ మొత్తం వ్యవహారానికి సంబంధించి మూల కారణమైన అలిస్ హువాంగ్ అసలు చైనా గూడాచారి కాదని డోనాల్డ్ ట్రంప్ బహిరంగంగా ప్రకటించి.. జెన్సన్ హువాంగ్ కు బాసటగా నిలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. అందమైన చైనా యువతులపై స్పై ముద్ర వేయడం సహజమేనని చెప్పుకు రావడం విశేషం.

ఆధారాలు లేవంటూ..

అలిస్ హువాంగ్ ను చైనా నిఘా సంస్థ ఏజెంట్గా చిత్రీకరించడం వెనుక సరైన ఆధారాలు లేవని అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికా న్యాయశాఖ దర్యాప్తులోనూ ఆమె గూడచార్య కార్యకలాపాలకు పాల్పడినట్లు నిర్ధారించే బలమైన సాక్ష్యాలు లభించలేదని నివేదికలు పేర్కొంటున్నందున.. ట్రంప్ వ్యాఖ్యలు జెన్సన్ హువాంగ్ కు పెద్ద ఊరటగా చెప్పవచ్చు. అమెరికా ఏఐ రంగాన్ని ప్రపంచ అగ్రగామిగా నిలబెట్టిన జెన్సన్ వంటి మిషనరీ లీడర్ పై ఇలాంటి నిరాహార ఆరోపణలతో ఒత్తిడి తీసుకురావడం సరికాదని ట్రంప్ అభిప్రాయపడ్డారు.

భిన్న స్పందన..

జాతీయ భద్రతా నిపుణులు, వాషింగ్టన్ లోని కొందరు చట్టసభ సభ్యులు మాత్రం ఈ అంశంపై భిన్నంగా స్పందిస్తున్నారు. సింగపూర్ కేంద్రంగా పనిచేసిన మెగా స్పీడ్ సంస్థ ద్వారా అమెరికా ఆంక్షలు విధించిన ఎన్విడియా చిప్ లు చైనాకు చేరాయనే ఆరోపణలు తేలికగా కొట్టి పారేయలేమని.. జాతీయ భద్రతా కోణంలో దర్యాప్తు పూర్తిస్థాయిలో జరగాలని వాదిస్తున్నారు. అలిస్ హువాంగ్ కు చైనా ప్రభుత్వ వర్గాలతో ఉన్న సంబంధాలపై విదేశాంగ శాఖ వ్యక్తం చేసిన అనుమానాలను పూర్తిగా తోసిపుచ్చలేమని పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ వివాదంలో అత్యంత కీలకమైన చైనా స్పై ఆరోపణ స్వయంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తోసిపుచ్చడంతో.. జెన్సన్ హువాంగ్ చుట్టూ అల్లుకున్న ఉచ్చు సడలింది. దీనిపై సిలికాన్ వ్యాలీ వర్గాల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. ప్రధాన ఆరోపణ వీగిపోతే.. కేవలం వ్యక్తిగత వివాదం కారణంగా ఆయనను ఎన్విడియాకు దూరంగా ఉంచడం సాధ్యం కాదని.. త్వరలోనే ఆయన మళ్ళీ కీలక బాధ్యతలతో రీఎంట్రీ ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని టెక్ విశ్లేషకులు భావిస్తున్నారు.

మోదీ దేశభక్తిని శంకిస్తారా?!

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, జపాన్ ప్రధాని సనాయే తకైచీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బానీస్ కలిసి గ్రూపు ఫోటో దిగేందుకు వేదిక పైకి వచ్చారు. ఆ సమయంలో ప్రధాని మోదీ కిందకు వంగి నేలపై ఉన్న ఒక చిన్న కార్డును తీసి తన చేతిలో పెట్టుకున్నారు. ఈ వీడియో ఇప్పుడు వైరల్ అవుతుంది. అయితే మోడీ కేవలం మీడియా అటెన్షన్ కోసమే, కెమెరాల దృష్టిని ఆకర్షించేందుకే ఇలా చేశారంటూ విపక్ష మద్దతుదారులు కొందరు వక్ర భాష్యాలు చెబుతూ రకరకాల చర్చలకు తెరలేపారు.

లేనిపోని ప్రచారం..

ఈ వీడియో వెనుక ఉన్న అసలు వాస్తవాన్ని పరిశీలిస్తే ప్రధాని మోదీపై జరుగుతున్న ట్రోలింగ్.. ఎంత అర్థరహితమో స్పష్టమవుతోంది. సాధారణంగా అంతర్జాతీయ సదస్సులలో దేశాతినేతలు ఎక్కడ నిలబడాలో సూచించేందుకు నిర్వాహకులు నేలపై ఆయా దేశాల జాతీయ జెండాలతో కూడిన పొజిషన్ మార్కర్స్ ఉంచుతారు. భారతదేశ ప్రధాని నిలబడాల్సిన చోట మన జాతీయ పతాకం ముద్రించిన మార్కర్ నేలపై ఉంది.. వేదికపై నిలబడినప్పుడు మన త్రివర్ణ పతాకం కాలి కింద పడకూడదని ఉద్దేశంతో.. జాతీయ జెండా పట్ల ఉన్న అపారమైన గౌరవంతో మోడీ అత్యంత సహజంగా కిందకు వొంగి.. ఆ మార్కర్ ను తీసి జాగ్రత్తగా తన జీవుల్లో పెట్టుకున్నారు.

భిన్నంగా నేటిజెన్లు..

ఎంతో ఔన్నత్యంతో ప్రధాని మోదీ చేసిన ఈ పనిని భిన్నంగా చూస్తున్నారు కొందరు. అయితే అంతర్జాతీయ వేదికపై వ్యవహరించిన తీరును ప్రపంచ దేశాల మీడియా, సామాన్య ప్రజలు ప్రశంసిస్తున్నారు. కానీ రాజకీయ వ్యతిరేకతతో ప్రతి అంశాన్ని పిఆర్ స్టంట్, మీడియా అటెన్షన్ గా ముద్ర వేస్తూ కొంతమంది ట్రోలింగ్కు దిగుతున్నారు. నిజానికి ప్రధాని మోదీ ఇలా జాతీయ జెండా మార్కర్ ను నేలపై నుంచి తీసి జేబులో పెట్టుకోవడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ పలు అంతర్జాతీయ వేదికలపై ఆయన ఇదే రకమైన బాధ్యతాయుతమైన ప్రవర్తనను కనబరిచారు. భారత పతాక నియమావళి ప్రకారం జాతీయ జెండా నేలను తాకడం లేదా కాలి కింద ఉండడం అగౌరవంగా భావిస్తామన్న కనీస అవగాహన లేకుండా విమర్శలు చేయడం అర్థరహితం.

ఆర్థిక చిక్కుల్లో బండ్ల గణేష్!



క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: టాలీవుడ్ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ కు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆయనకు జైలు శిక్ష పడింది. చెక్ బౌన్స్ కేసులో నేరం రుజువు కావడంతో ఏడాది సాధారణ జైలు శిక్షతోపాటు 95 లక్షల రూపాయల భారీ జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెల్లడించింది. జరిమానా మొత్తం తో పాటు కేసు విచారణ నిమిత్తం బాధితుడికి అయిన కోర్టు ఖర్చులను కూడా బండ్ల గణేష్ భరించాలని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఈ మేరకు ఒంగోలు న్యాయస్థానంలో విచారణ జరగగా.. న్యాయమూర్తి కీలక ఆదేశాలు ఇచ్చారు.

అసలేం జరిగిందంటే?

ప్రకాశం జిల్లా మద్దిరాలపాడు గ్రామానికి చెందిన జెట్టి వెంకటేశ్వరరావు అనే వ్యక్తికి బండ్ల గణేష్ గతంలో 95 లక్షల రూపాయలు బాకీ పడ్డారు. ఆ బాకీ చెల్లించే క్రమంలో బండ్ల గణేష్ తన నిర్మాణ సంస్థ పరమేశ్వర ఆర్ట్స్ పేరిట 95 లక్షల రూపాయలకు ఒక చిక్కును అందజేశారు.. అయితే వెంకటేశ్వరరావు ఆ చెక్కును బ్యాంకులో వేయగా ఖాతాలో సరిపడా నగదు లేకపోవడంతో అది బౌన్స్ అయింది. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు ఒంగోలు కోర్టును ఆశ్రయించాడు. సుదీర్ఘ విచారణల అనంతరం న్యాయస్థానం బండ్ల గణేష్ను దోషిగా తేల్చింది.

గతంలో చాలాసార్లు..

వాస్తవానికి బండ్ల గణేష్ చెక్ బౌన్స్ కేసుల్లో చిక్కుకోవడం, కోర్టుల నుంచి శిక్షలు ఎదుర్కొనడం ఇది మొదటిసారి కాదు. గతంలో టెంపర్ సినిమా నిర్మాణ సమయంలో ఆర్థిక లావాదేవీలకు సంబంధించి వంశీ అనే వ్యక్తికి ఇచ్చిన చెక్కులు బౌన్స్ అయ్యాయి. 2017లో హైదరాబాదులోని ఎ(ర్రమంజిల్ కోర్టు ఆయనను ఆరు నెలల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 15.86 లక్షల జరిమానా విధించింది. గతంలో శిక్షలు పడిన ప్రతిసారి వ్యక్తిగత పూచికత్తు పై బెయిల్ పొంది..పై కోర్టులో ఆపిల్ చేసుకుంటూ బండ్ల గణేష్ ఊరట పొందుతూ వచ్చారు. తాజాగా ఒంగోలు కోర్టులో వెలువరించిన ఈ తీర్పుపై కూడా ఆయన పైకోర్టుకు వెళ్లే అవకాశం ఉంది.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్సైట్కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికే మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 | శనివారం | 21-11-2026





పాల్వాయి సేవలు మరవలేనివి

పాల్వాయి స్రవంతి రెడ్డి...బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు

చండూరు, క్రైమ్ మిర్రర్: దివంగత రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి మునుగోడు నియోజకవర్గానికి చేసిన సేవలు ఎన్నటికి మరవలేనివని ఆయన తనయురాలు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన 90వ జయంతిని చండూరులో బీఆర్ఎస్ నాయకులు, ఆయన అభిమానుల నడుమ ఘనంగా నిర్వహించారు.ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన చూపిన బాటలోనే పయణించి కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటు వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటానని, పేదలకు తన సాయం అందిస్తానని తెలిపారు. పలువురు నాయకులు మాట్లాడుతూ పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను సేవలను కొనియాడారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, బీఆర్ఎస్ మండల కీలక నేత,మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి శేకర్, ముఖ్యనేత తేలుకుంట్ల జానయ్య, కౌన్సిలర్ కొన్రెడ్డి మధు, సామ యాదిరెడ్డి, తేలుకుంట్ల చంద్రశేకర్, మాజీ కోఆప్షన్ రావిరాల నగేష్, ఇరిగి రామన్న, తాడిశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం....

ఆదివారం భారీ సైక్లింగ్ రైడ్....



క్రైమ్ మిర్రర్ : శేరిలింగంపల్లి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా, యువతలో మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు అక్షయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఆదివారం (22-11-2026) ఉదయం 6 గంటలకు నషా ముక్త్ భారత్ - డ్రగ్స్ రహిత భారతదేశం నినాదంతో సైక్లింగ్ రైడ్ నిర్వహిస్తున్నారు.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మెయిన్ గేట్ నుంచి ప్రారంభమై హైటెక్స్ మెయిన్ గేట్ వరకు ఈ రైడ్ కొనసాగనుంది.ఈ కార్యక్రమ పోస్టర్ ను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముక అని, డ్రగ్స్ కు దూరంగా ఉంటూ క్రీడలు, వ్యాయామం, సైక్లింగ్ వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు పెంచుకోవాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత భారతదేశ నిర్మాణం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సైక్లింగ్ ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు శ్రీశైలం కురుమ, రాజు శెట్టి, రాజశేఖర్, సిద్దు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చందానగర్ పీజేర్ ఎన్‌క్లేవ్‌లో అయ్యప్ప పూజ....

పాల్గొన్న పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ....

క్రైమ్ మిర్రర్ చందానగర్: చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేర్ ఎన్‌క్లేవ్ కాలనీలోని జగద్రక్షక శ్రీ ధర్మ శాస్తా అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో పీ ఏ సీ చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీ రఘునాథ్ రెడ్డి గారు, పాత్రికేయ మిత్రులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ, శ్రీనివాస్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, నరేందర్ బల్ల, పాత్రికేయ మిత్రులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే

జర్నలిస్టుల ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం



హైదరాబాద్ (క్రైమ్ మిర్రర్): జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. జర్నలిస్టుల ఇళ్ళస్థలాల పోరాటానికి తన మద్దతు ఉంటుందని, ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. శుక్రవారం ఇందిరా పార్కు ధర్నా చౌక్ లో ఇండ్లు, ఇండ్ల స్థలాల సాధనకై గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో పాల్గొన్న ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, పేద ప్రజల మాదిరిగా జర్నలిస్టులు కూడా పేదలేనని, వీరికి కూడా ప్రభుత్వం ఇళ్ళస్థలాలు ఇవ్వాలని కోరారు. ధర్నా కు అధ్యక్షత వహించిన సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ళస్థలాల కోసం 18 ఏళ్ళుగా సొసైటీ పోరాడుతుందని, గత ప్రభుత్వాలు ఇళ్ళస్థలాలు ఇవ్వకుండా మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్ళు కావస్తున్నా సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. జర్నలిస్టు సంఘం పేరుతో కొందరు సోకాల్డ్ జర్నలిస్టు నాయకులు తమ సొసైటీ పట్ల తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి చర్యలను సహించేదిలేదని ఆయన హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ళస్థలాలు కేటాయించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షురాలు హేమ సుదర్శన్, జై స్వరాజ్ పార్టీ అధ్యక్షుడు కాసాని శ్రీనివాస్ గౌడ, టీజేఎస్ అధికార ప్రతినిధి సలీమ్ పాషా, నగర అధ్యక్షుడు నర్సయ్య, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయుడు ఆనంచిన్ని వెంకటేశ్వర రావు, ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటేశ్వరరావు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు మెరుగు చంద్రమోహన్, సీనియర్ మహిళా జర్నలిస్టు ప్రియా చౌదరి తదితరులు పాల్గొని ధర్నాకు మద్దతు తెలియజేస్తూ ప్రసంగించారు. ఈ ధర్నాలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు కుంచం శ్రీనివాస్, రవికుమార్, రవికుమార్, సొసైటీ డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, వీరేశం, మహిళా జర్నలిస్టులు సీబీ లక్ష్మీ, నాగవాణి తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో ఘనంగా 'చేయూత'

పింఛన్ల పత్రాల పంపిణీ



బాలానగర్, నవంబర్ 20 (క్రైమ్ మిర్రర్) : రాష్ట్రంలోని నిరుపేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'చేయూత' పింఛన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం బాలానగర్‌లో ఘనంగా జరిగింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. సిఎంసీ అధికారులతో కలిసి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్ప రెడ్డి, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు పులి శివ కుమార్ గౌడ్ లబ్ధిదారులకు స్వయంగా పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పులి శివ కుమార్ మాట్లాడుతూ.. 'చేయూత' పింఛన్ల పథకం కింద కూకట్‌పల్లి నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 4,206 మందిని లబ్ధిదారులుగా ఎంపిక చేయగా, అందులో ఒక్క బాలానగర్ డివిజన్‌లోనే 702 మందికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయి అన్నారు. వితంతువులు, దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలకు ఈ ఆర్థిక సహాయం అంద నుందని తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి మధు మోహన్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జల్లా శివ, కూకట్‌పల్లి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాట్టే ప్రసన్న కుమార్, సీనియర్ నాయకులు ఎరుపుల మహేందర్, పులి శ్రీకాంత్ గౌడ్, రవి ముదిరాజ్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కూకట్ పల్లి లో పిడిఎస్ హ్యాండ్లూమ్ షోరూమ్ ను ప్రారంభించిన సినీనటి రాశి



కూకట్ పల్లి, నవంబర్ 20 (క్రైమ్ మిర్రర్) : కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లో మునగాల దీప్తి చంద్రిక, పవన్ కుమార్ ఏర్పాటు చేసిన పీడీఎస్ హ్యాండ్లూమ్ నూతన షోరూంను ప్రముఖ సినీనటి రాశి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల చేనేత వస్త్రాల కలెక్షన్లను ఆమె పరిశీలించారు. నటి రాశి మాట్లాడుతూ.. చేనేత వస్త్రాలపై తనకు ప్రత్యేక అభిమానం ఉందని, పీడీఎస్ హ్యాండ్లూమ్‌లో అందుబాటులో ఉన్న విభిన్నమైన చీరల కలెక్షన్లు ఆకట్టుకున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ షోరూంను సందర్శించి తమకు నచ్చిన చీరలను కొనుగోలు చేయాలని కోరారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రత్యేకంగా హ్యాండ్లూమ్ వస్త్రాల కోసం ఈ షోరూంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 120 డెన్సిటీ వరకు ఉన్న నాణ్యమైన కాటన్ వస్త్రాలతో పాటు పెళ్లిళ్ల సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకమైన చీరల కలెక్షన్లు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ముఖ్యంగా పెళ్లిళ్లలో పెట్టుబడిగా ఇచ్చే చీరలపై ప్రత్యేక దృష్టి సారించామని, రెడీమేడ్ లెహంగాలు, బ్లౌజులు కూడా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రూ.5 వేల విలువైన చీర కొనుగోలుపై మంగళగిరి పట్టు, సెమీ కంచిపట్టు చీరలను ఉచితంగా అందిస్తున్నట్లు వెల్లడించారు.



చందానగర్ లో మాస్టర్స్ అథ్లెటిక్ సెలక్షన్స్ - 2026 పోస్టర్ ఆవిష్కరణ....

క్రైమ్ మిర్రర్ చందానగర్ : చందానగర్ పీజేర్ స్టేడియంలో రంగారెడ్డి జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్ సెలక్షన్స్ - 2026 పోస్టర్ ను ఘనంగా ఆవిష్కరించారు.సెలక్షన్స్: నవంబర్ 22, ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, పీజేర్ స్టేడియం, చందానగర్ లో జరుగుతాయి.30+ నుండి 80+ వయస్సు గల పురుషులు, మహిళలు పాల్గొనవచ్చు. పరుగు, జంప్స్, త్రోస్, వాక్ విభాగాల్లో పోటీలు ఉంటాయి. అనంతరం సన్మానం, భోజనం ఉంటుంది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ, వయస్సుతో సంబంధం లేకుండా అందరూ పాల్గొని ఆరోగ్యంగా ఉండాలని, జిల్లాకు పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి స్వాతి గౌడ్, సురేందర్ పటేల్, చిరంజీవులు, సుల్తానా, నిరూప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎంట్రీల కోసం: 9394868993, 9032748446 సంప్రదించగలరని కోరారు..

పొన్నారంలో ఇందిరమ్మ జీవిత బీమా నమోదు ప్రారంభం



మందమర్రి, నవంబర్ 20 (క్రైమ్ మిర్రర్): నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమం మందమర్రి మండలం పొన్నారం గ్రామంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పెంచాల మధు, జెడ్పీ సీఈవో గణపతి, ఎంపీడీఓ రాజేశ్వర్‌లతో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెంచాల మధు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలనలో అమలు చేస్తున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకం నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించడం ఎంతో భరోసానిస్తుందని పేర్కొన్నారు.18 నుంచి 59 ఏళ్ల లోపు వయస్సు కలిగి, కుటుంబానికి ఆదాయాన్ని సమకూర్చే సభ్యుడి పేరుతో ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. నమోదు చేసుకున్న వ్యక్తి మరణిస్తే బాధిత కుటుంబానికి రూ.5 లక్షల బీమా పరిహారం అందుతుందని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్న అధికారులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ అనిత, ఎంపీఓ మహేష్, ఉపసర్పంచ్ పెంచాల అమృత రాజలింగు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కడారి జీవన్ కుమార్, కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ బానోత్ నీలయ్య, మండల ఉపాధ్యక్షులు సంతోష్‌లతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 21-11-2026
5

ఆపదలో ఉన్న వాచ్‌మన్‌కు అపార్ట్‌మెంట్ వాసుల ఆర్థిక చేయూత

మానవత్వాన్ని చాటుకున్న సప్తగిరి కాలనీ వాసులు.. నాగరాజు కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయం



కూకట్ పల్లి, నవంబర్ 20 (క్రైమ్ మిర్రర్) : ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వమని చాటుతూ వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీ వాసులు మానవీయ దృక్పథంతో ముందు కొచ్చారు. ఎం.సి.ఆర్. మైథిలి అపార్ట్‌మెంట్ సమీపంలో గత కొన్ని సంవత్సరాలుగా కాపలాదారుగా పనిచేస్తున్న నాగరాజు ఇటీవల కాలికి గాయం కావడంతో విధులకు వెళ్లలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయన కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న అపార్ట్‌మెంట్ అధ్యక్షులు అభిలాష్ రెడ్డి, శివకుమార్‌తో పాటు అపార్ట్‌మెంట్ వాసులందరూ మానవతా హృదయంతో స్పందించి నాగరాజు కుటుంబానికి అండగా నిలిచారు. అందరూ కలిసి సుమారు రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి హాజరై నాగరాజుకు రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న తోటి మనిషిని ఆదుకోవడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని అన్నారు. నాగరాజు కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని గుర్తించి అపార్ట్‌మెంట్ వాసులందరూ ఐక్యంగా ముందుకొచ్చి సహాయం అందించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని, ఒకరికి ఒకరు తోడుగా నిలిచినప్పుడే మానవ సంబంధాలకు నిజమైన విలువ ఉంటుందని అన్నారు.తమ అపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న వ్యక్తిని కుటుంబ సభ్యుడిగా భావించి కష్టకాలంలో అండగా నిలిచిన అపార్ట్‌మెంట్ అధ్యక్షులు, నివాసితుల ఉదారతను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ మంచి కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పి. సూర్యనారాయణ, విద్యాధరరావు తదితరులు పాల్గొన్నారు. అపార్ట్‌మెంట్ వాసులు చూపిన ఐక్యత, మానవత్వం స్థానికంగా పలువురికి ఆదర్శంగా నిలిచాయి. ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించడం ద్వారా సప్తగిరి కాలనీ వాసులు సేవాభావానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు.

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చండూరు, క్రైమ్ మిర్రర్ :మండలంలోని 19 గ్రామాలలో అనారోగ్య కారణంగా వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేకల సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 19 గ్రామాలకు సంబంధించిన 64 మంది లబ్ధిదారులకు అందజేశారు. 64 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.19,89,500 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అండగా నిలవడమే లక్ష్యమని తెలిపారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలోని ప్రతి బాధిత కుటుంబానికి సహాయం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని, వారికి సహాయం అందించేందుకు పార్టీ శ్రేణులు ఎల్లప్పుడూ ముందుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేకల సాగర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కోరిమి ఓంకారం, జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు, కాసాల జనార్దన్ రెడ్డి, సాపిడి రాములు,ఇరిగి రాజు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుతరాజు ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గంట



తులసయ్య,మండల కాంగ్రెస్ కార్యదర్శులు ఇరిగి నరసింహ, వేమయ్య, వెంకన్న, చొప్పరి రాజు, తీగల శేఖర్, పెద్ద బిక్షమయ్య, కట్టకొల రామేశ్వరం ావు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోము లింగస్వామి ,చొప్పరి వారి గూడెం సర్పంచ్ జాల వెంకన్న మాజీ సర్పంచ్ చొప్పరి వెంకన్న స్థానిక నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రెండోసారి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులైన రాజనోళ్ల లక్ష్మికి బండి రమేష్ అభినందనలు



కూకట్ పల్లి, నవంబర్ 20 (క్రైమ్ మిర్రర్) : మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా రెండోసారి నియమితులైన రాజనోళ్ల లక్ష్మి శుక్రవారం కూకట్‌పల్లిలోని శ్రీ హేమ దుర్గా భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బండి రమేష్ కి శాలువా కప్పి సత్కరించి, కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ రాజనోళ్ల లక్ష్మి కి రెండోసారి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. మహిళా కాంగ్రెస్ బలోపేతానికి ఆమె మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంధ్య, రమాదేవి, కృష్ణవేణి, సరోజ, రజిని, రాజేశ్వరి, అపర్ణ, జయలక్ష్మి, జోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

22న శ్రీశ్రీశ్రీ వీరంజనేయ శివాలయం ఆవరణలోని కమిటీ హాల్లో పల్స్ పోలియో

పాపిరెడ్డి నగర్ బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి

కూకట్ పల్లి, నవంబర్ 20 (క్రైమ్ మిర్రర్) : నవంబర్ 22 ఆదివారం ఉదయం 7 గంటల నుండి పోలియో ప్రతి కూడలి, రైల్వేస్టేషన్, బస్ స్టాప్ లలో పోలియో చుక్కలు వేసేందుకు సిబ్బంది అందుబాటులో ఉంటారని పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. వెంకటేశ్వర్ నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలో గల కమిటీ హాల్ లో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి పోలియో కేంద్రంలో సిబ్బంది అందుబాటులో ఉంటారని , 0..5 సంవత్సరాలు కలిగిన పిల్లలకు వారి తల్లిదండ్రులు తప్పక రెండు పోలియో చుక్కలను వేసి వారికి బంగారు భవిష్యత్తును అందజేయాలని చంద్రారెడ్డి కోరారు.



మాదాపూర్ లో గంజాయి విక్రయిస్తున్న స్విగ్గీ డెలివరీ బాయ్ అరెస్ట్.....

క్రైమ్ మిర్రర్ మాదాపూర్ : మాదాపూర్‌లో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని మాదాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి మొత్తం 1,089 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రానికి చెందిన 28 ఏళ్ల బలరాం మొహంతా మాదాపూర్‌లోని సిద్దిక్‌నగర్‌లో నివాసం ఉంటూ స్విగ్గీ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. అదనపు ఆదాయం కోసం ఒడిశాకు చెందిన బాబు అనే వ్యక్తి వద్ద నుంచి కిలో గంజాయిని రూ.15 వేలకుగాను కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తీసుకొచ్చాడు.గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారుచేసి ఒక్కో ప్యాకెట్‌ను రూ.400 నుంచి రూ.500 వరకు విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో మాదాపూర్ పోలీసులు, డివిజన్ క్లోజ్ టీమ్ సిబ్బందితో కలిసి సిద్దిక్‌నగర్‌లోని రోడ్ నంబర్ 4లో తనిఖీలు నిర్వహించారు. క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన బలరాం మొహంతాను అదుపులోకి తీసుకుని విచారించగా గంజాయి విక్రయిస్తున్నట్లు గుర్తించారు.నిందితుడి వద్ద, అతని నివాస గదిలో కలిపి మొత్తం 1,089 గ్రాముల గంజాయి, ఒక ఎలక్ట్రానిక్ తూకం యంత్రాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గంజాయి సరఫరా చేస్తున్న ఒడిశాకు చెందిన బాబు పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. అతని కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి ప్రక్రియ ప్రారంభం

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి నమోదు కార్యక్రమం ఈనెల 19 నుండి డిసెంబర్ 18 వరకు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని బడంగ్పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. ఈ నమోదు కార్యక్రమం వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరాలలో అర్హులు పాల్గొని నమోదు చేసుకోవాలని, అందుకు గాను అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుందని, ఈ పథకం కింద 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసు గల కుటుంబంలోని పెద్ద సభ్యునికి బీమాకు అర్హుడిగా నమోదు చేయడం జరుగుతుందని, బీమా చేసిన వ్యక్తి మరణించిన సందర్భంలో బాధిత కుటుంబానికి 5 లక్షల జీవిత బీమా ప్రయోజనాన్ని ప్రభుత్వం నేరుగా అందించనుంది. 57వ డివిజన్ అల్మాస్గూడ వార్డు కార్యాలయం, 58వ డివిజన్ ప్రశాంతి హిల్స్ కమ్యూనిటీ హాల్, 59వ డివిజన్ జిల్లేలగూడా వార్డు కార్యాలయం, 60వ డివిజన్ మీర్పేట్ వార్డు కార్యాలయం, 61వ డివిజన్ బడంగ్పేట్ సర్కిల్ కార్యాలయం, 62వ డివిజన్ బాలాపూర్ గణేష్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన శిబిరాలను సందర్శించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

లింగంపల్లిలో అయ్యప్ప స్వామి మందిరం ప్రారంభం





నూతనకల్:(క్రైమ్ మిర్రర్): మండలంలోని లింగంపల్లి గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి భక్తుల మందిరాన్ని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి దీవెనలు భక్తులకు, వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామంతో పాటు మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరియాలని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాదాసు వెంకన్న, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మున్నా మల్లయ్య యాదవ్ అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

హైకోర్టు బెయిల్‌తో మందమర్రి కోర్టుకు బీఆర్ఎస్, సీపీఐ నాయకులు

మందమర్రి నవంబర్ 20 (క్రైమ్ మిర్రర్) : క్యాతనపల్లి పురపాలక చైర్‌పర్సన్ ఎన్నిక సందర్భంగా మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ కాన్వాయ్‌పై జరిగిన రాళ్ల దాడి కేసులో బీఆర్ఎస్, సీపీఐ నాయకులు శుక్రవారం మందమర్రి కోర్టుకు హాజరయ్యారు.క్యాతనపల్లి పురపాలక చైర్‌పర్సన్ ఎన్నిక సమయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ నాయకుల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో మంత్రి, ఎంపీ కాన్వాయ్‌పై రాళ్లు రువ్విన ఘటనకు సంబంధించి పోలీసులు పలువురు బీఆర్ఎస్, సీపీఐ నాయకులపై కేసులు నమోదు చేశారు. ఈ కేసులో ఇటీవల హైకోర్టు వారికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.హైకోర్టు ఆదేశాల మేరకు నాయకులు మందమర్రి జూనియర్ సివిల్ జడ్జి కమ్ మెజిస్ట్రేట్ నిరోషా ఎదుట హాజరయ్యారు. కేసు వివరాలను పరిశీలించిన న్యాయమూర్తి తదుపరి విచారణను వాయిదా వేస్తూ, మరోసారి కోర్టుకు హాజరు కావాలని ఆదేశించారు.కోర్టుకు హాజరైన వారిలో సీపీఐ నాయకులు మేకల దాసు, లక్ష్మణ్, కమెరా దుర్గరాజ్, రామిడి కుమార్, బీఆర్ఎస్ నాయకులు ఎం.డి. ముస్తఫా, లక్ష్మీకాంత్, సీపెల్లి సాగర్, బెల్లం అరుణ్, గాజుల చంద్రకిరణ్, కూర్మ దినేష్ తదితరులు ఉన్నారు.



చెన్నకేశవ స్వామి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న గోలి శ్రీనివాస్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలం జూపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 శనివారం 21-11-2026



టీబీ లక్షణాలుంటే నిర్లక్ష్యం చేయొద్దు

సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్

చిట్యాల క్రైమ్ మిర్రర్: టీబీ వ్యాధి నిర్ధారణ కోసం నిర్వహిస్తున్న ఎక్స్‌రే శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ సూచించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా శుక్రవారం చిన్నకాపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన టీబీ ఎక్స్‌రే శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. టీబీ లక్షణాలు ఉన్నవారు ఆలస్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని కోరారు. దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని సూచించారు. వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి వైద్యుల సలహా మేరకు చికిత్స తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. గ్రామాన్ని టీబీ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ పి. లక్ష్మి, సూపర్వైజర్ అజయ్, ల్యాబ్ టెక్నీషియన్ సైదులు, ఏఎన్ఎంలు సరస్వతి, సాయివాణి, వార్డు సభ్యుడు ఈరమల్ల దయాకర్, నాయకులు వలిగొండ సత్యనారాయణ, ఆశా కార్యకర్తలు కొత్త సంతోష, పాల్గొన్నారు.

ఓఎంనీ చౌరస్తాలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి..

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: చైతన్యపురి పోలీసులు



ఎల్బీనగర్, నవంబర్ 20 (క్రైమ్ మిర్రర్): రోడ్డు ప్రమాదాల నివారణ విలువైన ప్రాణాల పరిరక్షణే లక్ష్యంగా చైతన్యపురి పోలీసుల ఆధ్వ ర్యంలో శుక్రవారం ఓఎంనీ చౌరస్తా వద్ద 'అరైవ్ అలైవ్ --రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం' నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైతన్యపురి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ కే.సైదులు, ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. మధుసూదన్ ఆధ్వర్యంలో వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు, ప్రయాణికులు, ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీట్‌బెల్ట్ పెట్టుకో వాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగాపాటించాలని, అతివేగం, నిర్లక్ష్యపుడ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని, సురక్షిత ప్రయాణ అలవాట్లను అలవరచుకోవాలని పోలీసులు వివరించారు.అదేవిధంగా బస్సులు,ఇతర ప్రజా రవాణా వాహనాల్లో ప్రయాణించేటప్పుడు జేబుదొంగతనాలు, సెల్‌ఫోన్లు, పర్సులు, ఇతర విలువైన వస్తువుల చోరీల వట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రయాణికులకు సూచించారు. తమ వస్తువులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలనిఅనుమానాస్పదవ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.రోడ్డు భద్రతపై ప్రజల్లో బాధ్యతాయుతమైనప్రయాణ అలవాట్లను పెంపొందించడంతో పాటు,నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు.

పవన్ కల్యాణ్ 'ఎంపవర్ స్టార్'.. డిప్యూటీ సీఎం విజన్‌పై ఉపాసన కొణిదెల ప్రశంసలు

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో ప్రముఖ వ్యాపారవేత్త, అపోలో హాస్పిటల్స్ వైస్ ఛైర్‌పర్సన్ ఉపాసన కొణిదెల పర్యటించారు. కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీతో కలిసి ఆమె పిఠాపురం పరిధిలోని అగ్రహారంలో నూతనంగా నిర్మించిన మోడల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అపోలో ఫౌండేషన్ చేపట్టిన 'అపోలో ఆరంభ్' ప్రాజెక్టులో భాగంగా కొణిదెల కుటుంబ సహకారంతో ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విజన్‌ను ఉపాసన కొణిదెల ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల్లో పవన్ కల్యాణ్ 'పవర్ స్టార్'గా సుపరిచితులైనప్పటికీ, పిఠాపురంలో ఆయన చేపట్టిన అభివృద్ధి పనులు, సాధికారత కార్యక్రమాలను చూసిన తర్వాత తనకు ఆయన 'ఎంపవర్ స్టార్'గా కనిపిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు నైపుణ్యాభివృద్ధి, రుణాల కల్పనపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల ఏర్పాటుతో విద్యార్థుల సాధికారతకు కృషి చేస్తున్నారని కొనియాడారు.రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, చిన్నారుల ఆరోగ్యం, పౌష్టికాహారం, ప్రాథమిక విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అపోలో ఫౌండేషన్ 109 మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా మొదటి కేంద్రాన్ని పిఠాపురంలో ప్రారంభించారు.

సీఎంఆర్ బకాయిలు యుద్ధప్రాతిపదికన అప్పగించాలి

- పెండింగ్ బియ్యం అప్పగించకపోతే మిల్లర్లపై చర్యలు తప్పవు
- ప్రతి వారం సీఎంఆర్‌పై సమీక్ష నిర్వహిస్తాం
- ప్రస్తుత ఖరీఫ్‌కు 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇస్తేనే ధాన్యం కేటాయింపు
- మిల్లర్లకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్ ఆదేశాలు



వనపర్తి, నవంబర్ 20 క్రైమ్ మిర్రర్: వనపర్తి జిల్లాలో మిల్లర్లు ప్రభుత్వానికి అప్పగించాల్సిన పెండింగ్ కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) బియ్యాన్ని యుద్ధప్రాతిపదికన అప్పగించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మిల్లర్లు, గోదాం నిర్వాహకులతో సీఎంఆర్ బకాయిలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఒక్కో రైస్ మిల్లు వారీగా పెండింగ్ సీఎంఆర్, రికవరీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత 15 రోజులుగా ఒక్క ఏసీకే బియ్యం కూడా అప్పగించకపోవడంతో పాటు రికవరీలు సైతం జరగకపోవడంపై మిల్లర్లను ప్రశ్నించారు. 2024-25 రబీ సీజన్‌కు సంబంధించి 35,708.77 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లర్ల నుంచి రావాల్సి ఉందని, నవంబర్ 29లోపు అప్పగించాల్సిన గడువు మాత్రమే మిగిలి ఉందని తెలిపారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 1,47,614.240 మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించగా, ఇప్పటివరకు 64 శాతం మేర 94,935.472 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించిన సీఎంఆర్ అప్పగించారని, ఇంకా 52,678 మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందన్నారు.2025-26 రబీ సీజన్‌కు సంబంధించి కేవలం 25 శాతం మాత్రమే సీఎంఆర్ అప్పగించారని, మిగిలిన 1,27,532 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించిన బియ్యం రావాల్సి ఉందని వెల్లడించారు.ఇకపై ప్రతి వారం సీఎంఆర్‌పై సమీక్ష నిర్వహిస్తామని, తీసుకున్న ధాన్యాన్ని మిల్లింగ్ చేసి సకాలంలో ప్రభుత్వానికి అప్పగించని మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు.

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు సహించేది లేదు!

నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ బహిరంగ క్షమాపణ చెప్పాలి -- దైద రవీందర్

సుంకరబోయిన నర్సింహా , కోమటిరెడ్డి చిన వెంకట్ రెడ్డి



క్రైమ్ మిర్రర్, నకిరేకల్:- మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, ఆయన వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ డిమాండ్ చేశారు. శాసన మండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ స్వగృహంలో ఏర్పాటు చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా దైద రవీందర్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై మాట్లాడే నైతిక హక్కు పున్న కైలాష్‌కు లేదని, వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకుని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పదవుల కోసం కోమటిరెడ్డి బ్రదర్స్‌పై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, గుంతలో ఉన్న నక్క లొట్టపిట్ట కోసం ఆశపడినట్లుగా పదవుల కోసం ఆశపడటం సరికాదని విమర్శించారు. కోమటిరెడ్డి బ్రదర్స్ నల్గొండ జిల్లాలో ఒక ప్రత్యేకమైన బ్రాండ్ అని, వారి రాజకీయ ప్రస్థానం, ప్రజాసేవను తక్కువ చేసి మాట్లాడటం తగదని హితవు పలికారు. పార్టీ క్రమశిక్షణ గురించి మాట్లాడే ముందు మీ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటిస్తున్నారా? కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫోటో అయినా మీ కార్యక్రమాల్లో పెడుతున్నారా? అని ప్రశ్నించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత క్షేత్రస్థాయిలో ఎంతవరకు పర్యటించారు? పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను ఎంతవరకు కలిశారు? అని నిలదీశారు. కేవలం పది మందితో జిల్లా కేంద్రంలో ప్రెస్‌మీట్‌లు నిర్వహిస్తే పార్టీ బలోపేతం అవుతుందా? పార్టీని బలోపేతం చేయాలంటే కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. డీసీసీ అధ్యక్షుడిగా కొనసాగడానికి పున్న కైలాష్‌కు నైతిక అర్హత లేదని, వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఛత్రపతి,బొల్లెపల్లి సర్పంచ్ వల్లపు శ్రీనివాస్ రెడ్డి, ఆరేగూడెం సర్పంచ్ నాగంపల్లి శ్యామ్, అన్నారం సర్పంచ్ సైదులు, ముక్కామల శేఖర్, మాజీ డీసీసీ కార్యదర్శి కోట పుల్లయ్య, మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి మాద లింగస్వామి గౌడ్, కట్టంగూరు మాజీ పట్టణ అధ్యక్షుడు చెరుకు యాదగిరి, రంగు వీరయ్య, వెంకటేష్, చీకటి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీను, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బోస్, చెరుకు సైదులు, చెరుకు యాదయ్య, నాగరాజు, నవీన్, యాకోబు, చారి తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాతో ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భరోసా

నూతనకల్ (క్రైమ్ మిర్రర్): ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ దిరిశనపల్లి గ్రామంలో ప్రారంభించారు. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.ఆహార భద్రత కార్డుల ఆధారంగా గ్రామంలోని మొత్తం 366 కుటుంబాలకు ఈ పథకం వర్తించనుందని అధికారులు వెల్లడించారు. ప్రతి కుటుంబం నుంచి ఒక సభ్యుడిని బీమా కోసం ఎంపిక చేసుకునే అవకాశం ఉందని, నామినీని కూడా నిర్ణయించుకోవచ్చని తెలిపారు. ఎంపిక చేసుకునే సభ్యుడి వయస్సు ఆధార్ కార్డు ప్రకారం తప్పనిసరిగా 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలని సూచించారు. అర్హులైన కుటుంబాలన్నీ ఐదు రోజుల్లోగా గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

వేగవంతంగా రీ-సర్వే పూర్తి చేయాలి: అనంతరం దిరిశనపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ పరిధిలో మొత్తం 1,243.33 ఎకరాల భూమి ఉండగా, 560 ఎకరాల భూమికి సర్వే చేయాల్సి ఉందని అధికారులు వివరించారు. గ్రామంలో మొత్తం 118 సర్వే నంబర్లు ఉండగా, 47 ఎకరాల భూదాన్ భూములు, 115 ఎకరాల గ్రామకంఠం మరియు ఇతర నిషేధిత భూములు ఉన్నట్లు వివరించారు.

మిశ్రమ వ్యవసాయంపై రైతుకు అభినందన: అనంతరం గ్రామానికి చెందిన రైతు పిల్లలమర్రి మల్లయ్య సాగు చేస్తున్న జామ, ఆయిల్‌పామ్, మునగ, మిర్చి పంటలతో పాటు కోళ్ల పెంపకాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఒకే వ్యవసాయ క్షేత్రంలో వివిధ పంటలు సాగు చేస్తూ, అనుబంధంగా కోళ్ల పెంపకం చేపడుతున్న రైతు విధానాన్ని అభినందించారు. మిశ్రమ వ్యవసాయ సాగు ద్వారా రైతులు ఆదాయ మార్గాలను విస్తరించుకోవచ్చని ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాండవుల లింగయ్య ఏఎంసీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి ,జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి మండల ప్రత్యేక అధికారి భారతి, ఎంపీడీవో సునీత మండల తహసిల్దార్ పి శ్రీనివాసరావు , ఎంపీ ఓ హరి సింగ్, పంచాయతీ కార్యదర్శి వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.



రేడియల్ రోడ్డు నిర్మాణంతో పరిగి ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ : పరిగి ఎమ్మెల్యే డా.టి.రాంమ్మోహన్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా పరిగి మండలం పరిధిలోని చిట్యాల్, రావులపల్లి గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న రేడియల్ రోడ్డు నిర్మాణ పనులను పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి శుక్రవారం ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,పరిగి నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల అభివృద్ధికి రేడియల్ రోడ్డు నిర్మాణం ఎంతో కీలకంగా మారనుందని తెలిపారు. ఈ రేడియల్ రోడ్డు పరిగి, దోమ మండలాల్లోని పలు గ్రామాల గుండా వెళ్తుందని వెల్లడించారు.ఈ ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధికి అనుగుణంగా సుమారు 2,000 ఎకరాల భూసేకరణ చేపట్టి భారీ పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.

రేడియల్ రోడ్డు ప్రత్యేకతలు: నాలుగు వరుసల ప్రధాన రహదారి నిర్మాణం, ఇరువైపులా విశాలమైన సర్వీస్ రోడ్లు,భవిష్యత్తులో ట్రాఫిక్ అవసరాల దృష్ట్యా అదనంగా మరో రెండు రోడ్ల నిర్మాణానికి ముందుగానే భూ భాగం రిజర్వ్ చేయడం జరుగుతుందని,మొత్తం ఎనిమిది రోడ్లతో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు.

మూడు ప్యాకేజీలుగా నిర్మాణ పనులు: రేడియల్ రోడ్డు నిర్మాణ పనులను మూడు ప్యాకేజీలుగా విభజించి ముగ్గురు కాంట్రాక్టర్లకు అప్పగించినట్లు ఎమ్మెల్యే వివరించారు. మొదటి ప్యాకేజీ: ఎయిర్‌పోర్ట్ నుంచి షాబాద్ వరకు,రెండో ప్యాకేజీ: షాబాద్ నుంచి గూడూరు వరకు, మూడో ప్యాకేజీ: గూడూరు నుంచి కొడంగల్ నియోజకవర్గంలోని నాచారం వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం జేసీబీలు, టిప్పర్లు, ఇతర భారీ యంత్రాలతో నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కేవలం 18 నెలల్లోనే పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు.రేడియల్ రోడ్డు పూర్తయితే పరిగి ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, పారిశ్రామిక అభివృద్ధి వేగవంతమై స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 21-11-2026
7

అనంతారం పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై తీవ్ర ఆరోపణలు!

వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోకి లక్షలాది రూపాయల పంచాయతీ నిధులు మళ్లించారా?

ఫిర్యాదులు చేసినా స్పందించని జిల్లా అధికారులు.. మౌనం వహిస్తున్న ఎంపీడీవో, పంచాయతీ పాలకవర్గం!

విచారణ ఎప్పుడు? బాధ్యులపై చర్యలు ఎప్పుడు?




COMPLAINT TO DISTRICT COLLECTOR - ANANTHARAM GP
TOTAL TRANSACTIONS 2024 TO 2026 - WITH OFFICIAL PR



క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేయాల్సిన గ్రామపంచాయతీ నిధులు వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోకి మళ్లాయన్న ఆరోపణలు గుండాల మండలం అనంతారం గ్రామంలో తీవ్ర కలకలం రేపుతున్నాయి. ప్రజా అవసరాల కోసం వినియోగించాల్సిన ప్రభుత్వ నిధులు కొందరి వ్యక్తిగత ఖాతాల్లోకి బదిలీ అయ్యాయంటూ గ్రామస్తులు పలు ఆధారాలతో ఆరోపణలు చేస్తున్నప్పటికీ, ఇప్పటివరకు సంబంధిత అధికారుల నుంచి స్పష్టమైన స్పందన లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. పలుమార్లు ఫిర్యాదులు చేసినా విచారణలో పురోగతి కనిపించకపోవడంతో గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

"వ్యక్తిగత ఖాతాల్లోకి పంచాయతీ సొమ్ము"?

గ్రామస్తులు వెల్లడించిన వివరాల ప్రకారం.. గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లిపెద్ది దయాకర్ రెడ్డి భార్య ఇందిరా బ్యాంకు ఖాతాలోకి గ్రామపంచాయతీ నిధుల నుంచి రూ. 1,93,634 బదిలీ అయినట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాగే గ్రామ సర్పంచ్ పెండ్యాల వినోద్ భార్య పెండ్యాల విజయ ఖాతాలోకి రూ. 1,92,960 జమ అయినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇదే క్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గడ్డం సంపత్ భార్య గొట్టుపర్తి శ్వేత ఖాతాలోకి రూ. 1,80,780 బదిలీ అయినట్లు ఆరోపిస్తున్నారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగుల కుటుంబ సభ్యుల వ్యక్తిగత ఖాతాల్లోకి పంచాయతీ నిధులు ఎందుకు వెళ్లాయి? ఏ పనుల కోసం ఈ చెల్లింపులు చేశారు? వాటికి సంబంధించిన బిల్లులు, వౌచర్లు ఉన్నాయా? అన్న ప్రశ్నలు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి.

"శ్రీకాంత్ డిజిటల్ పేరుతో మరో భారీ లావాదేవీ"?

ఇక గ్రామ కార్యదర్శి దయాకర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా పేర్కొంటున్న కేక్కర్ల శ్రీకాంత్ పేరుతో వెండర్ నమోదు చేసి, 'శ్రీకాంత్ డిజిటల్' పేరుతో ఖాతా నిర్వహించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. 2024 నుంచి 2026 వరకు ఈ ఖాతాలోకి ఏకంగా రూ. 6,63,771 గ్రామపంచాయతీ నిధులు బదిలీ అయినట్లు వారు వెల్లడిస్తున్నారు. ఒకవైపు గ్రామాభివృద్ధికి నిధులు సరిపోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తుంటే, మరోవైపు వ్యక్తిగత ఖాతాలు, వెండర్ ఖాతాల ద్వారా లక్షలాది రూపాయల లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు రావడం తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఈ చెల్లింపులకు సంబంధించిన పనుల వివరాలు, బిల్లులు, తీర్మానాలు, వెండర్ రిజిస్ట్రేషన్ పత్రాలను అధికారులు బహిర్గతం చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది.



"అధికారులకు ఫిర్యాదులు.. అయినా చర్యలు శూన్యమా"?

ఈ వ్యవహారంపై గ్రామస్తులు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినట్లు చెబుతున్నారు. జిల్లా స్థాయి అధికారులకు, మండల పరిషత్ అభివృద్ధి అధికారికి విషయం తెలియజేసినా ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు అందిన తర్వాత ప్రాథమిక విచారణ చేపట్టారా? బ్యాంకు లావాదేవీలను పరిశీలించారా? నిధుల చెల్లింపులకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నారా? అన్న విషయాలపై అధికారుల నుంచి స్పష్టత రావాల్సి ఉంది.

"సర్పంచ్ మౌనం.. కార్యదర్శి విధులకు దూరం"?

మరోవైపు ఈ ఆరోపణలపై గ్రామ సర్పంచ్ స్పందన కూడా లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. గ్రామంలో నిధుల వ్యవహారంపై ప్రశ్నిస్తే, 'ఎవరు ఏం చేసుకున్నా చేసుకోండి.. ఊరు నుంచి వెళ్లగొడతారు' అన్నట్లుగా మాట్లాడుతున్నారని కొందరు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ వ్యాఖ్యలపై సర్పంచ్ వివరణ తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా, గ్రామ కార్యదర్శి దయాకర్ రెడ్డి దాదాపు నెల రోజులుగా గ్రామపంచాయతీ కార్యాలయానికి రావడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కార్యదర్శి విధులకు ఎందుకు హాజరు కావడం లేదు? విధులకు గైర్హాజరుపై ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేస్తున్నారా? గ్రామపంచాయతీ పరిపాలన ఎవరి ఆధ్వర్యంలో కొనసాగుతోంది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

"లెక్కలు బయటపెట్టాలి.. సమగ్ర విచారణ జరపాలి"!

గ్రామపంచాయతీ నిధులు అనేవి ఎవరి వ్యక్తిగత ఆస్తులు కావు. అవి గ్రామ ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన ప్రజాధనం. అలాంటి నిధుల చెల్లింపుల్లో పారదర్శకత లేకపోతే ప్రజలకు ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకం ఎలా కలుగుతుంది? వ్యక్తిగత ఖాతాల్లోకి నిధులు వెళ్లినట్లు ఆరోపణలు వచ్చినప్పుడు సంబంధిత అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారన్నది అంతుచిక్కని ప్రశ్నగా మారింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి, అనంతారం గ్రామపంచాయతీకి సంబంధించిన 2024 నుంచి 2026 వరకు జరిగిన అన్ని ఆర్థిక లావాదేవీలపై సమగ్ర ఆడిట్ నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు. సంబంధిత బ్యాంకు స్టేట్‌మెంట్లు, వెండర్ రిజిస్ట్రేషన్లు, బిల్లులు, వౌచర్లు, చెక్ వివరాలు, గ్రామపంచాయతీ తీర్మానాలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజాధనం దుర్వినియోగం జరిగిందా? లేదా? అన్నది తేల్చాల్సినా బాధ్యత అధికారులదే. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఆరోపణలు అవాస్తవమైతే సంబంధిత రికార్డులతో ప్రజలకు స్పష్టత ఇవ్వాలి. ఫిర్యాదులు ఫైళ్లకే పరిమితమవుతాయా? లేక అనంతారం పంచాయతీ నిధుల గుట్టు అధికారుల విచారణతో బయటపడుతుందా? అన్నది వేచి చూడాల్సిందే. గ్రామపంచాయతీ నిధుల వినియోగంలో చోటుచేసుకున్నట్లుతీ నిధుల వినియోగంలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలపై సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా, ప్రజాధనం పక్కదారి పట్టకుండా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు తావులేకుండా పారదర్శకమైన పాలన అందించాలని గ్రామ ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.



దోమ మండలం దోర్నాల పల్లి గ్రామంలో రేడియల్ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమ్మోహన్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా దోమ మండలంలోని దోర్నాల్ పల్లి గ్రామంలో కొనసాగుతున్న రేడియల్ రోడ్డు పనులను పరిగి శాసనసభ్యులు, టిపిసిసి ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి రాంమ్మోహన్ రెడ్డి, నాయకులతో కలిసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, సంక్షేమ పథకాలతో పాటు, శంషాబాద్ నుండి లగచర్ల వరకు నాలుగు లైడ్ల రేడియల్ రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్న శుభ సందర్భంలో చాలా సంతోషకరమని అన్నారు,ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంత కుమార్, దోమ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల తో పాటు కుల్కచర్ల మండలం నాయకులు, మహ్మదాబాద్, గండేడ్ మండల నాయకులు , కుల్కచర్ల పి ఎస్ సి ఎస్ చైర్మన్ బొలుసాని భీమ్ రెడ్డి,మాజీ చైర్మన్ కనకం మొగులయ్య,బ్లాక్ అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు,మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ మహ్మదాబాద్ మండల అధ్యక్షులు నారాయణ, జిల్లా నాయకులు కుమ్మరి స్వామి, మాజీ ఎంపీపీ శాంతిరాగ్యా నాయక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లేగల నర్సింలు(లాలు), సోషల్ మీడియా మండల్ కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, ఉపాధ్యక్షులు, శ్రీ అమృత అయ్య చర్ల నరసింహులు, బోయిని కృష్ణయ్య, జోగు బాల్ రాజు, హనుమంతు,లాలు,రామచందర్,భరత్ రెడ్డి,లక్ష్మయ్య, నరేష్,ముకుంద, శివ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లాలో తొలిసారిగా సమగ్ర గ్రామ పంచాయతీ వెబ్‌సైట్ ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా పరిగి మండలం పోల్కంపల్లి గ్రామంలో వికారాబాద్ జిల్లాలోనే మొట్ట మొదటి సారిగా సమగ్ర గ్రామ పంచాయతీ వెబ్‌సైట్‌ను పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డా. టి.రామ్మోహన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ వెబ్‌సైట్ ద్వారా గ్రామ పంచాయతీలకు సంబంధించిన సమగ్ర సమాచారం, అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాలు, గ్రామస్థాయి సేవలు ప్రజలకు డిజిటల్ రూపంలో అందుబాటులోకి రానున్నాయని వారు తెలిపారు.గ్రామ పరిపాలనలో పారదర్శకతను పెంపొందించడం, ప్రజలకు సమాచారాన్ని సులభంగా అందించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామస్థాయికి చేరవేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని,గ్రామ పాలనలో డిజిటల్ విప్లవానికి మరో ముందడుగు వేయబోతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డీపీఓ సుధారాణి,పిఎసిఎస్ చైర్మన్ పార్థసారథి, మున్సిపాలిటీ చైర్మన్ రజినీ వెంకటేష్, ప్రజాప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తుర్కఎన్మేపల్లిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే డా. టి.రామ్మోహన్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా పూడూరు మండలం తుర్కఎన్మేపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డా.టి.రామ్మోహన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు.ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా సదుపాయం కల్పించడం జరుగుతుందని, కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా లభిస్తుందని వివరించారు.ప్రజల సంక్షేమం, పేద కుటుంబాల భద్రతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూడూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హై కోర్ట్ అడ్వకేట్ కడుమూరు ఆనందం, పూడూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం వర్తిస్తుంది

కుల్కచర్ల మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ నాయక్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు అర్హులేనని అందరికీ వర్తిస్తుందని కుల్కచర్ల మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ నాయక్ వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని పీరంపల్లి,కామన్ పల్లి బొమ్మిరెడ్డిపల్లి గ్రామాలలో శుక్రవారం ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని రాజకీయ నాయకులతో కలిసి అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్, పీరంపల్లి గ్రామ సర్పంచ్ గడ్డం వెంకటయ్య, ఉప సర్పంచ్ శాంతా మొగులయ్య, కుల్కచర్ల మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమ్మలి రామచంద్రయ్య, బోయిని కృష్ణయ్య, కుకచర్ల మాజీ ఎంపీటీసీ సెల్మిళ్ళ ఆనందం, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శులు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ బీమాతో ప్రతి కుటుంబానికి భద్రత --- ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి





మహేశ్వరంలో ఇందిరమ్మ భీమా పత్రాల పంపిణీ లబ్ధిదారుల్లో ఆనందం...!

మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్) మహేశ్వరం గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు జీవిత బీమా ధ్రువీకరణ పత్రాల నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కందుకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి జగదీశ్వర్ రెడ్డి లబ్ధిదారులకు బీమా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత, భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఈ బీమా పథకం అండగా నిలుస్తుంది. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి,అని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం తహసీల్దార్ చిన్నప్పలనాయుడు ,ఎంపీడీవో శారదమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్ , మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ ఉప సర్పంచ్ రమేష్ ఇతర ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 | శనివారం | 21-11-2026



బాచుపల్లి లేఅవుట్ ఈ-వేలానికి విశేష స్పందన

నలభై ప్లాట్ల విక్రయం ద్వారా హెచ్ఎండీఏకు రూ.55.43 కోట్ల ఆదాయం

హైదరాబాద్ ,(క్రైమ్ మిర్రర్): హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో శుక్రవారం బాచుపల్లి లేఅవుట్‌లోని యాభై నివాస ప్లాట్లకు నిర్వహించిన ఈ-వేలానికి గృహ కొనుగోలుదారులు మరియు పెట్టుబడిదారుల నుంచి అనూహ్య స్పందన లభించింది. మొత్తం యాభై ప్లాట్లకు గాను నలభై ప్లాట్లు విజయవంతంగా అమ్ముడుపోగా, తద్వారా హెచ్ఎండీఏ ఖజానాకు సుమారు యాభై ఐదు కోట్ల నలభై మూడు లక్షల రూపాయల ఆదాయం సమకూరిందని అధికారులు వెల్లడించారు. ఈ వేలంలో గరిష్ఠంగా చదరపు గజానికి అరవై వేల ఐదు వందల రూపాయల ధర పలకగా, సగటు ధర చదరపు గజానికి నలభై తొమ్మిది వేల ఏడు వందల ముప్పై ఏడు రూపాయలుగా నమోదైంది. పారదర్శకంగా జరిగిన ఈ వేలం ఫలితాలు బాచుపల్లి పరిసర ప్రాంతాల్లోని నివాస ప్లాట్లకు పెరుగుతున్న డిమాండ్‌తో పాటు రియల్ ఎస్టేట్ పెట్టుబడులకు ఉన్న బలమైన అవకాశాలను స్పష్టం చేస్తున్నాయని హెచ్ఎండీఏ అధికారులు పేర్కొన్నారు.

ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరి

రేపు ప్రత్యేక కేంద్రాల ద్వారా పంపిణీ.. అపార్ట్‌మెంట్లలో అవగాహన బోర్డుల ఏర్పాటు

గండిపేట్,(క్రైమ్ మిర్రర్): ఐదు సంవత్సరాల లోపు చిన్నారులం దరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ పిలుపునిచ్చింది. పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంపొందించేందుకు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ముషారఫ్ అలీ ఫారూఖీ



మార్గదర్శకత్వంలో అధికారులు వినూత్న ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా నగరంలోని వివిధ బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్లు, నివాస సముదాయాలలో పల్స్ పోలియో అవగాహన బోర్డులను ఏర్పాటు చేసి ప్రతి కుటుంబానికి సందేశాన్ని చేరవేస్తున్నారు. ఈ నెల ఇరవై రెండో తేదీ ఆదివారం ప్రత్యేక పోలియో చుక్కల పంపిణీ కేంద్రాల ద్వారా పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం కానుందని అధికారులు వెల్లడించారు. అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో రెండు రోజుల పాటు, పట్టణ ప్రాంతాల్లో మూడు రోజుల పాటు ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక పర్యటనలు చేపట్టనున్నారు. పోలియో కేంద్రాలకు రాలేకపోయిన ఐదు సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించి వారికి అక్కడికక్కడే పోలియో చుక్కలు వేసే విధంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అపార్ట్‌మెంట్ సంక్షేమ సంఘాలు, నివాసితులు మరియు ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆరోగ్యశాఖ కోరింది. తల్లిదండ్రులు ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా తమ చిన్నారులకు రెండు చుక్కల పోలియో మందు వేయించి వారి ఆరోగ్య భవిష్యత్తుకు భరోసా కల్పించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

పాత దేవుళ్ల ఫోటో ఫ్రేములు, విగ్రహాల గౌరవప్రదమైన సేకరణ

శనివారం నెక్నాంపూర్ ఆల్కాపూర్‌లో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక కార్యక్రమం

గండిపేట్,(క్రైమ్ మిర్రర్): పరిసరాల పరిశుభ్రతను కాపాడటంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్ నలభై ఐదు పరిధిలోని నెక్నాంపూర్‌లో పాత దేవుళ్ల ఫోటో ఫ్రేములు, విగ్రహాలు మరియు ఇతర దైవ సంబంధిత వస్తువుల గౌరవప్రదమైన సేకరణ, రీసైక్లింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం ఎనిమిదిన్నర గంటల నుండి పదకొండు గంటల వరకు వార్డు నంబర్ నూట ఇరవై ఎనిమిది నెక్నాంపూర్ ఆల్కాపూర్ రోడ్ నంబర్ ఇరవై మూడులోని తుల్జారాం బాగ్ దేవాలయం వద్ద ఈ సేకరణ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఉదయం పదకొండు గంటలకు సంప్రదాయబద్ధంగా ఉద్వాసన పూజ నిర్వహించి, సేకరించిన వస్తువులను తగిన విధంగా రీసైక్లింగ్ ప్రక్రియకు తరలిస్తామని స్పష్టం చేశారు. భక్తులు, స్థానిక ప్రజలు పాత దేవుళ్ల చిత్రపటాలు, విగ్రహాలను చెత్తకుండీలలో, రహదారుల పక్కన, ఖాళీ స్థలాల్లో లేదా చెరువుల్లో వేయకుండా నిర్ణయించిన సేకరణ కేంద్రానికి అందజేయాలని కోరారు. సంప్రదాయాలకు గౌరవం ఇస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మున్సిపల్ కార్పొరేషన్‌కు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

ఓఆర్ఆర్‌పై అధునాతన స్ప్రింక్లర్ వ్యవస్థ

రహదారి భద్రత, పచ్చదనం పెంపునకు హెచ్ఎండీఏ వినూత్న అడుగు

హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్): ఔటర్ రింగ్ రోడ్డు వెంబడి పచ్చదనం నిర్వహణను మరింత మెరుగుపరచడంతో పాటు రహదారి భద్రతను పెంపొందించేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) అర్బన్ ఫారెస్ట్రీ విభాగం వినూత్న చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రయోగాత్మకంగా అధునాతన స్ప్రింక్లర్ నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేశారు. తొలి విడతలో భాగంగా ఓఆర్ఆర్‌లో నూట పంతొమ్మిదో కిలోమీటరు నుంచి నూట ఇరవై ఒకటో కిలోమీటరు వరకు ఈ స్ప్రింక్లర్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారు. వ్యూహాత్మకంగా అమర్చిన స్ప్రింక్లర్ల ద్వారా రహదారి పక్కన ఉన్న మొక్కలు, గ్రీన్ బెల్ట్‌లు, సుందరీకరించిన ప్రాంతాలకు సమర్థవంతంగా నీటిని అందించే సదుపాయం ఈ వ్యవస్థ ద్వారా కలుగుతుంది. ప్రధానంగా ఓఆర్ఆర్‌పై మొక్కలకు నీరు అందించేందుకు క్రమం తప్పకుండా తిరిగే వాటర్ ట్యాంకర్ల రాకపోకల అవసరాన్ని పూర్తిగా నివారించడం



ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. తద్వారా వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయాలు తగ్గడంతో పాటు ఘోర రోడ్డు ప్రమాదాల ముప్పు కూడా గణనీయంగా తగ్గనుంది. అంతేకాకుండా నీటి వినియోగ సామర్థ్యం మెరుగుపడటంతో పాటు మానవ వనరుల అవసరం, నిర్వహణ వ్యయాలు కూడా తగ్గుతాయని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థ పనితీరు, సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు పది రోజుల పాటు క్షుణ్ణంగా పర్యవేక్షించనున్నామని, ఫలితాలు సంతృప్తికరంగా ఉంటే ఓఆర్ఆర్‌లోని ఇతర ప్రాంతాలకు కూడా దశలవారీగా ఈ స్ప్రింక్లర్ నీటిపారుదల వ్యవస్థను విస్తరించాలని హెచ్ఎండీఏ ప్రతిపాదిస్తోంది. ఆధునిక నీటిపారుదల సాంకేతికతలను అందిపుచ్చుకోవడం, నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఔటర్ రింగ్ రోడ్డు వెంబడి పచ్చదనాన్ని సుస్థిరంగా నిర్వహించడం పట్ల హెచ్ఎండీఏకు ఉన్న నిబద్ధతకు ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలుస్తోంది.

జూకల్ గ్రామంలో వేణు రెడ్డి విగ్రహ ప్రతిష్ఠ

నివాళులర్పించిన బీజేపీ నేతలు తోకల శ్రీనివాస్ రెడ్డి, బొక్క నర్సింహ రెడ్డి



గండిపేట్,(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ జీహెచ్ఎంసీ జూకల్ గ్రామంలో స్వర్గీయ వేణు రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఆయన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శు క్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి మరియు జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వేణు రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులను పరామర్శించి, స్వర్గీయ వేణు రెడ్డితో తమకు ఉన్న అనుబంధాన్ని



గుర్తు చేసుకున్నారు. గ్రామ ప్రజలకు ఆయన చేసిన సేవలు, జ్ఞాపకాలు కుటుంబ సభ్యులతో పాటు స్థానిక ప్రజల హృదయాల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఏనుగు మదన్ మోహన్ రెడ్డి, రాళ్లబండి ప్రసాద్, చంద్రశేఖర్ రెడ్డి, గిరీష్ గౌడ్, కె. మల్లేష్, రాఘవేందర్, శ్రీకాంత్ రెడ్డి, అమరేందర్ రెడ్డి తదితరులతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దోమల నివారణపై ప్రత్యేక అవగాహన

నార్సింగి శారదా విద్యా నికేతన్‌లో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్రైడే-డ్రై డే కార్యక్రమం



గండిపేట్,(క్రైమ్ మిర్రర్): సీజనల్ వ్యాధుల నియంత్రణ మరియు దోమల నివారణపై ప్రజలు, విద్యార్థుల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అర్బన్ మలేరియా స్క్వీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. నార్సింగి సర్కిల్ నలభై ఐదు, డివిజన్ నూట ఇరవై నాలుగు పరిధిలోని నార్సింగి గ్రామంలో గల శారదా విద్యా నికేతన్ పాఠశాలలో ఫ్రైడే-డ్రై డే అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులకు దోమల జీవనచక్రం, వివిధ రకాల దోమలు, వాటి ద్వారా వ్యాపించే మలేరియా, డెంగీ వంటి ప్రమాదకర వ్యాధుల గురించి సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. ఇళ్లు మరియు పాఠశాలల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల వృద్ధిని ఎలా అరికట్టవచ్చో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రవికుమార్, ఎంటమాలజీ సూపర్‌వైజర్ అబ్దుల్ సత్తార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజతో పాటు ఎంటమాలజీ సిబ్బంది కె. యాదగిరి, టి. చంద్రమౌళి, కె. మహేందర్, ఎన్. లక్కీ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీవన వ్యయ భారంతో సామాన్యులు సతమతం

ధరల నియంత్రణ, సమతుల్య అద్దె విధానం అమలు చేయాలని బీఆర్ఎస్ నేతల డిమాండ్

గండిపేట్,(క్రైమ్ మిర్రర్): నిత్యావసర వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతుండటం, వేతనాల్లో తగిన పెరుగుదల లేకపోవడం, ఇంటి అద్దెలు మరియు నివాస నిర్వహణ ఖర్చులు అధికమవుతుండటంతో మధ్య, దిగువ తరగతి ప్రజలు తీవ్ర జీవన వ్యయ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ మణికొండ, నెక్నాంపూర్ డివిజన్ స్థాయి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శు క్రవారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని నిత్యావసర వస్తువుల ధరలపై మార్కెట్ పర్యవేక్షణను బలోపేతం చేయాలని, అక్రమ నిల్వలు మరియు కృత్రిమ కొరతను అరికట్టాలని డిమాండ్ చేశారు. రేషన్ దుకాణాలు, రైతు బజార్ల ద్వారా సబ్సిడీపై నిత్యావసరాలను విస్తృతంగా అందుబాటులో ఉంచాలని సూచించారు. సైబరాబాద్ పరిధిలో అధిక, తక్కువ ఆదాయ వర్గాల మధ్య గణనీయమైన ఆర్థిక వ్యత్యాసం ఉందని, గృహ సహాయకులు, సెక్యూరిటీ, హౌస్‌కీపింగ్ సిబ్బంది, రోజువారీ కూలీలు, కాంట్రాక్ట్ ఉద్యోగులు కనీస అవసరాలు తీర్చుకోవడానికే ఇబ్బందులు పడుతున్నారని



పేర్కొన్నారు. క్యాపిటల్ వ్యాల్యూ ఆధారంగా ఆస్తి పన్ను లెక్కించడం వల్ల యజమానులపై పడుతున్న అదనపు భారం అంతిమంగా అద్దెదారులపై పడుతోందని, అద్దెలను ఇష్టానుసారంగా పెంచకుండా పారదర్శకమైన, సమతుల్య అద్దె విధానాన్ని రూపొందించాలని కోరారు. రానున్న రోజుల్లో తాగునీటి కొరత, ప్రైవేట్ ట్యాంకర్ల భారం, అపార్ట్‌మెంట్లలో ఎస్టీపీ నిర్వహణ మరియు ఇంధన ఖర్చుల పెరుగుదల సామాన్య కుటుంబాలను మరింత ఇబ్బందుల్లోకి నెట్టనున్నాయని తెలిపారు. 2026 అక్టోబర్ గణాంకాల ప్రకారం తెలంగాణలో ఆహార ద్రవ్యోల్బణం 11.66 శాతానికి చేరుకోవడం ఆందోళనకరమని, ప్రభుత్వం కేవలం గణాంకాలకే పరిమితం కాకుండా కనీస వేతనాల పెంపు, సరసమైన తాగునీటి సరఫరా మరియు బలహీన వర్గాలకు లక్ష్యిత ఉపశమన చర్యలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో బీఆర్ఎస్ నేతలు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, రామ్ సుబ్బారెడ్డి, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, యాలాల కిరణ్, బాబురావు తదితరులు ఉన్నారు.

పాల్మాకుల గ్రామంలో ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభం

లాంఛనంగా ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

గండిపేట్,(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం పాల్మాకుల గ్రామంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. కుటుంబ యజమాని ఎవరైనా అకస్మాత్తుగా మరణిస్తే ఆ కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆర్థిక అండగా నిలవడానికి ఈ జీవిత బీమా పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల



ప్రత్యేక అధికారి సత్యనారాయణ, ఎంపీడీవో, ఎమ్మార్వోతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 21-11-2026
9

ఎస్సీ, ఎస్టీ తరహాలో బీసీ కుల గణన చేపట్టాలి

కేంద్ర ప్రభుత్వానికి బీసీ హక్కుల సాధన సమితి నేత ధనుంజయ నాయుడు డిమాండ్



గండిపేట్,క్రైమ్ మిర్రర్: దశాబ్దాలుగా సామాజిక, ఆర్థిక వివక్షకు గురవుతున్న వెనుకబడిన తరగతులకు న్యాయం జరగాలంటే జాతీయ జనగణనలో ఎస్సీ, ఎస్టీల తరహాలోనే బీసీ కుల గణనను కచ్చితంగా చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం శంషాబాద్‌లో సమితి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్యతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ జనగణనలో ఎస్సీ, ఎస్టీల జనాభా లెక్కలు ఉన్నట్లే బీసీ కులాల లెక్కలను కూడా స్పష్టంగా నమోదు చేయాలని, లేనిపక్షంలో బీజేపీ మరియు దాని మిత్రపక్షాలు రాజకీయంగా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తెలంగాణ, బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన విధానాలను ఆదర్శంగా తీసుకుని, రాజకీయ పార్టీలు మరియు నిపుణులతో సంప్రదించి స్పష్టమైన నూతన ప్రశ్నావళిని రూపొందించాలని, ప్రస్తుత లోపభూయిష్ట ప్రశ్నావళిని రద్దు చేయాలని సూచించారు. జనాభా సమాచార డేటా దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, కచ్చితమైన గణాంకాలు లేకపోతే విద్య, ఉపాధి, సంక్షేమ పథకాలను అర్హులకు సక్రమంగా అందించలేమని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులను దారి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్న అధికారులపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కఠిన చర్యలు తీసుకోవాలని, ఆ నిధులను జనాభా ప్రాతిపదికన కేవలం ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి మరియు సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అఘాయిత్యాల కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందించాలని ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు.

పారిశుద్ధ్య కార్మికురాలిని ఢీకొట్టిన స్కూటీ : తీవ్ర గాయాలు

బాధితురాలిని పరామర్శించిన ఏఐటీయూసీ నేత వనంపల్లి జైపాల్ రెడ్డి, నిందితుడిపై కఠిన చర్యలకు డిమాండ్



గండిపేట్,క్రైమ్ మిర్రర్: అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ పిల్లర్ నెంబర్ నూట నలభై వద్ద విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు కె. రాధికను మద్యం మత్తులో రాంగ్ రూట్‌లో వచ్చిన ద్విచక్ర వాహనదారుడు బలంగా ఢీకొట్టడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం ఉదయం ఆరున్నర గంటల సమయంలో రాధిక రహదారిపై పారిశుద్ధ్య పనులు చేస్తుండగా, మహమ్మద్ ఆదిల్ అనే వ్యక్తి టీఎస్ 07 ఈజీ 6043 నంబర్ గల స్కూటీపై అతివేగంతో రాంగ్ రూట్‌లో వచ్చి ఢీకొట్టడంతో ఆమె తల, కంటి భాగం మరియు కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ అండ్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి జోయ్ ఆసుపత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న బాధితురాలు రాధికను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ మద్యం మత్తులో రాంగ్ రూట్‌లో వాహనం నడిపి కార్మికురాలి ప్రాణాల మీదకు తెచ్చిన వ్యక్తిపై పోలీసులు కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాన రహదారులు, హైవేలపై తెల్లవారుజామున విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేస్తూ, మున్సిపల్ అధికారులు కార్మికులకు తగిన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని కోరారు. ఈ ఘటనపై శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో నిందితుడు మహమ్మద్ ఆదిల్‌పై ఫిర్యాదు చేయగా, బాధిత కార్మికురాలికి తగిన న్యాయం జరిగేలా మున్సిపల్ అధికారులు మరియు పోలీసులు స్పందించాలని యూనియన్ నేతలు విజ్ఞప్తి చేశారు.



కార్తీక్ రెడ్డిని కలిసిన గురుస్వామి అల్లం శ్రీనివాస్ రెడ్డి

శబరిమల పాదయాత్ర ముగింపు సందర్భంగా స్వామివారి ప్రసాదం అందజేత, ఆత్మీయ సత్కారం

గండిపేట్,(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి రానున్న ఎన్నికల్లో ఘనవిజయం సాధించాలని ఆకాంక్షిస్తూ అక్టోబర్ పన్నెండున మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ నుండి శబరిమలకు చేపట్టిన మహా పాదయాత్రను గురుస్వామి అల్లం శ్రీనివాస్ రెడ్డి దిగ్విజయంగా పూర్తి చేసుకున్నారు. పవిత్ర శబరిమల క్షేత్రంలో అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, మొక్కులు తీర్చుకున్న అనంతరం ఆయన శుక్రవారం కార్తీక్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తమపై ఉన్న అచంచలమైన అభిమానంతో ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకుని కాలినడకన శబరిమల వెళ్లిన అల్లం శ్రీనివాస్ రెడ్డిని కార్తీక్ రెడ్డి ఆత్మీయంగా సత్కరించి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలు, అభిమానుల ఆశీస్సులు మరియు అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు తనకు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నియోజకవర్గ ప్రజల సేవలో మరింత ముందుంటానని కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు.



పెబ్బేరు ఆర్యవైశ్యులకు రాష్ట్ర వాసవి సేవాదళ్‌లో కీలక పదవులు

కొండా విజయ్ కుమార్‌కు వైస్ చైర్మన్

రాజా నవీన్ కుమార్‌కు కార్యదర్శి నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

వనపర్తి నవంబర్ 20 క్రైమ్ మిర్రర్: ఆర్యవైశ్య మహాసభకు అనుబంధంగా ఉన్న రాష్ట్ర వాసవి సేవాదళ్ కార్యవర్గంలో పెబ్బేరు పట్టణానికి చెందిన పలువురు ఆర్యవైశ్యులు రాష్ట్రస్థాయి పదవులు దక్కించుకోవడం పట్ల పట్టణ ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వాసవి సేవాదళ్ వైస్ చైర్మన్‌గా కొండా విజయ్ కుమార్, కార్యదర్శిగా రాజా నవీన్ కుమార్, కార్యవర్గ సభ్యుడిగా బచ్చు రామయ్య స్థానం సంపాదించారు. ఈ సందర్భంగా పెబ్బేరు పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య మహాసభ టూరిజం వైస్ చైర్మన్ బిల్లకంటి విజయకుమార్, రక్తదాన కమిటీ వైస్ చైర్మన్ బిల్లకంటి వేణు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతన పదవీధారులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.తమకు రాష్ట్రస్థాయిలో పదవులు కల్పించిన వనపర్తి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇటుకూరు బుచ్చయ్య శెట్టికి నూతన పదవీధారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వాసవి సేవాదళ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి కృషి చేయాలని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో కుబేర ప్రకాష్. నరహరి రాజశేఖర్, దేవరశెట్టి శంకర్, కృష్ణంరాజు, శివకుమార్, రత్నయ్య, సంతోష్ కుమార్, హరీష్ కుమార్, రాజు, మురళి, బీచుపల్లి తదితరులు పాల్గొన్నారు

పేద కుటుంబానికి సీఎం సహాయనిధి భరోసా

ఎం.డి. షరీఫ్‌కు రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆదేశాల మేరకు చెక్కు అందజేత

వనపర్తి నవంబర్ 20 క్రైమ్ మిర్రర్: ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తోంది. డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆదేశాల మేరకు పెబ్బేరు పట్టణానికి చెందిన ఎం.డి. షరీఫ్‌కు రూ.60 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) చెక్కును మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి ముస్తాక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు ఎం.డి. షరీఫ్ తనకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, గౌని బుచ్చారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. ఖాజా మహబూబ్ ,తదితరులు పాల్గొన్నారు.



ఇందిరానగర్ బస్తీలో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు

క్షేత్రస్థాయిలో పర్యటించి పైపులైన్ మరమ్మతులకు ఆదేశించిన జలమండలి మేనేజర్ నరేష్

గండిపేట్,(క్రైమ్ మిర్రర్): గ్రేటర్ హైదరాబాద్ నూట ఇరవై మూడు డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ బస్తీలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు జలమండలి అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులను స్థానిక నాయకుడు నల్లగొప్పుల హరీష్ గౌడ్ చొరవతో జలమండలి డీజీఎం అలీ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలనకు ఆదేశించారు. డీజీఎం ఆదేశాల మేరకు జలమండలి మేనేజర్ నరేష్ శుక్రవారం ఇందిరానగర్ బస్తీలోని అన్ని వీధుల్లో పర్యటించి మంచినీటి సరఫరా తీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక టెక్నీషియన్లు, లైన్‌మెన్లకు సమస్యలను వివరిస్తూ, దెబ్బతిన్న మరియు పగిలిపోయిన పైపులైన్లను తక్షణమే గుర్తించి మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. మంచినీటి సరఫరాలో ఎలాంటి అంతరాయాలు కలగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తులో బస్తీవాసులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. తమ విజ్ఞప్తిపై వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పర్యటించిన డీజీఎం అలీ మరియు మేనేజర్ నరేష్‌లకు బస్తీ అధ్యక్షుడు దన్నాడ లక్ష్మణ్, స్థానిక నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో శ్రీనివాస్, యాదగిరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

నార్సింగి సర్కిల్‌లో ఇందిరమ్మ జీవిత బీమా నమోదు ప్రారంభం

డివిజన్ల వారీగా ఐదు ప్రత్యేక కేంద్రాల ఏర్పాటు, కార్యక్రమాన్ని పరిశీలించిన డిప్యూటీ కమిషనర్



గండిపేట్,క్రైమ్ మిర్రర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నుండి నెల రోజుల పాటు జరిగే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కార్యక్రమం నార్సింగి సర్కిల్ పరిధిలో ప్రారంభమైంది. ప్రతి కుటుంబంలో ఒక్కరికి ఐదు లక్షల రూపాయల జీవిత బీమా సదుపాయం కల్పించే ఉద్దేశంతో చేపట్టిన ఈ నమోదు ప్రక్రియను నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. సర్కిల్ పరిధిలోని ప్రజల సౌకర్యార్థం డివిజన్ల వారీగా ఐదు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. దీని ప్రకారం మణికొండలోని ల్యాంకో హిల్స్ పక్కన గల సర్కిల్ కార్యాలయం, నెక్నాంపూర్ కమ్యూనిటీ హాల్, నార్సింగి మున్సిపల్ కార్యాలయం, కోకాపేట కమ్యూనిటీ హాల్ మరియు గండిపేట వార్డు కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన దరఖాస్తుదారులు కార్యాలయ పనివేళల్లో ఆహార భద్రత కార్డు, సంబంధిత దరఖాస్తుదారుడి మొబైల్ నంబర్‌తో నేరుగా ఈ కేంద్రాలకు హాజరై బీమా నమోదు చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్ ఒక ప్రకటనలో సూచించారు.

ఉపముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

కుమారుడి వివాహ మహోత్సవానికి రావాలని మర్యాదపూర్వక ఆహ్వానం



గండిపేట్,(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ తన కుమారుడి వివాహ మహోత్సవానికి రావాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. శుక్రవారం ఉపముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కుటుంబ సమేతంగా వివాహ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.





సారా అలీఖాన్‌ని అన్‌ఫాలో చేసిన ఓరీ..

ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ఓరీ (ఒరిజినల్ పేరు ఓరీ తనేజా) బాలీవుడ్ నటి సారా అలీఖాన్‌తో తనకున్న స్నేహం, విభేదాల గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. ఒకప్పుడు సారాతో సన్నిహితంగా ఉన్నానని చెప్పిన ఓరీ.. కష్టకాలంలో ఆమె తనకు అండగా నిలబడలేదని ఆరోపించాడు. అంతేకాదు.. సారా తల్లి, నటి అమృతా సింగ్ తనను దూషించారని, ఇప్పటివరకు కనీసం క్షమాపణ కూడా చెప్పలేదని, అందుకే సారా, అమృత ఇద్దరినీ ఇన్‌స్టాగ్రామ్‌లో అన్‌ఫాలో చేసినట్లు వెల్లడించాడు.నేహా ధూపియా, అంగద్ బేడీ నిర్వహిస్తున్న డబుల్ డేట్ షోలో పాల్గొన్న ఓరీకి.. సోషల్ మీడియాలో బ్లాక్ చేసిన లేదా అన్‌ఫాలో చేసిన ప్రముఖ వ్యక్తి ఎవరని ప్రశ్న ఎదురైంది. దీనికి సమాధానంగా సారా అలీఖాన్ పేరు చెబుతూ.. అన్‌ఫాలో చేయడానికి గల కారణాన్ని వివరించాడు. సారాతో నాకు చిన్నప్పటి నుంచే స్నేహం ఉంది. కాలేజీ రోజుల్లోనూ ఆ అనుబంధం కొనసాగింది. ఆమె కష్టసమయాల్లో ఉన్నప్పుడు నేను తోడుగా నిలిచాను. గోవాలో ఓ కేసులో చిక్కుకున్నప్పుడు కూడా నేను ఆమెకు అండగా ఉన్నాను. ఆ సమయంలో చాలామంది సన్నిహితులు ఆమెకు దూరంగా ఉండాలని సూచించారు. అయినా నేను సారాకు, ఆమె కుటుంబానికి అండగా నిలిచాను. కానీ నేను కష్టాల్లో ఉన్నప్పుడు సారా కనీసం నా ఫోన్ కూడా లిఫ్ట్ చేయలేదు. కనీసం ఎలా ఉన్నావని అడగలేదు. ఆ సమయంలో ఆమె ప్రవర్తన నన్ను చాలా బాధించింది. అందేకాదు ఓ సారి సారా తల్లి అమృత నన్ను తీవ్రంగా కొట్టింది. ఇతరులు దగ్గర నా గురించి బ్యాడ్‌గా చెప్పింది. ఇవన్నీ తెలిసిన తర్వాత కూడా ఆమె నాకు క్షమాపణలు చెప్పలేదు. అలాంటి వారితో స్నేహంగా ఉండడం ఇష్టంలేక నేను దూరమయ్యాను. అందుకే ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేశాను' అని ఓరీ చెప్పుకొచ్చాడు.



వాటన్నింటికీ జ్యోతికనే కారణం

తమిళ సినీ జంట సూర్య-జ్యోతిక గురించి చాలామందికి తెలిసే ఉంటుంది. రీసెంట్‌గానే 20 వసంతాల దాంపత్య జీవితాన్ని ఆనందంగా జరుపుకొన్నారు. తమది పరిపూర్ణ దాంపత్య జీవితమని చెప్పను కానీ ఒకరిని ఒకరు అర్థం చేసుకుని నడుచుకునే అందమైన జీవితమని ఆ సందర్భంగా జ్యోతిక పేర్కొంది. సూర్య అయితే జ్యోతిక నా భార్య కావడం నా అదృష్టం అని చాలాసార్లు చెప్పాడు. ఇదే విషయాన్ని ఇటీవల చైన్నెలో జరిగిన 'సీన్' ఆడియో లాంచ్ ఈవెంట్‌లోనూ చెప్పుకొచ్చాడు. సూర్య, నజ్రియా జంటగా నటించిన లేటెస్ట్ సినిమా 'సీన్'. మలయాళ దర్శకుడు జీతూ మాధవన్ తెరకెక్కించాడు. ఈ చిత్రాన్ని సూర్య,జ్యోతికలే నిర్మించారు. ఈ శుక్రవారం(నవంబర్ 5) థియేటర్లలో రిలీజ్ కానుంది. ఇకపోతే ఆడియో లాంచ్ ఈవెంట్‌లో మాట్లాడిన సూర్య.. నా జీవితంలో నేను ఈ స్థాయిలో ఉండటానికి, సరైన మార్గంలో పయనించడానికి నా భార్య జ్యోతికనే ముఖ్య కారణం. జీవితంలో నేను చాలా తప్పులు చేసినా, నా పక్కన బలంగా నిలిచి మంచి మార్గంలో నడిపిస్తోంది. ఆమె ఉత్తమ తల్లి. ఉత్తమ స్నేహితురాలు. అత్యుత్తమ జీవిత భాగస్వామి. అంతే కాదు శక్తివంతమైన స్త్రీ అని సూర్య తను అర్ధాంగి జ్యోతికను ప్రశంసల్లో ముంచెత్తాడు.

మల్టీస్టారర్ మూవీలో..

హీరోలు ధనుష్, నాని కలిసి స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశాలు ఉన్నాయనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. ప్రముఖ దర్శకుడు మణిరత్నం ఓ మల్టీస్టారర్ కథను రెడీ చేశారట. ఈ చిత్రంలో ఓ హీరోగా ధనుష్ నటించనున్నారని సమాచారం. అయితే మరో హీరో పాత్రకు తొలుత సూర్య పేరు కోలీవుడ్‌లో వినిపించింది. తాజాగా నాని పేరు తెరపైకి వచ్చింది. ఇక మణిరత్నం దర్శకత్వంలో నాని హీరోగా ఓ సినిమా చేయబోతున్నారనే వార్తలు ఎప్పట్నుంచో వస్తున్న సంగతి తెలిసిందే. మణిరత్నం దర్శకత్వంలో గతంలో వచ్చిన 'నవాబు' చిత్రంలో శింబు చేసిన రోల్‌ను నాని చేయాల్సిందని, కాకపోతే కుదర్లేదని, ఇప్పుడు ఆ సమయం వచ్చిందని టాక్. మరి... ఈసారైనా మణిరత్నం దర్శకత్వంలో నాని హీరోగా సినిమా సెట్ అవుతుందా? లెట్స్ వెయిట్ అండ్ సీ. ఇక మణిరత్నం దర్శకత్వంలో విజయ్ సేతుపతి, సాయి పల్లవి జంటగా నటించిన 'ఇంజి వెల్లమ్' సినిమా షూటింగ్ పూర్తయింది. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీపై ఓ స్పష్టత రానుంది. మరోవైపు ప్రస్తుతం సుజిత్ డైరెక్షన్‌లో 'బ్లడీ రోమియో' సినిమా చిత్రీకరణతో బిజీగా ఉన్నారు నాని. అలాగే 'సత్యం సుందరం' ఫేమ్ సి. ప్రేమ్‌కుమార్ దర్శకత్వంలోనూ నాని హీరోగా ఓ సినిమా చేస్తారనే ప్రచారం సాగుతోంది. అయితే ఈ అంశంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.





రామాయణలో కేజీఎఫ్ బ్యూటీ..

ఆ వార్తల్లో నిజమెంత?

యశ్ కెరీర్‌లో తొలి పౌరాణిక చిత్రం 'రామాయణ'. ఇందులో రావణుడిగా యశ్ కనిపించబోతున్నారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా నటించారు. నవంబర్ 5న విడుదల కానుంది. ఈ మేరకు ప్రమోషన్స్ ప్రారంభించారు. ప్రస్తుతం మేకర్స్ ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే ఓవర్‌సీస్‌లో ఈ మూవీ ప్రీమియర్స్ కూడా ప్రదర్శించారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన క్రేజీ టాక్ వినిపిస్తోంది. ఈ మూవీలో సీత పాత్ర కోసం శ్రీనిధి శెట్టి ఆడిషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే యశ్ రావణుడిగా నటిస్తున్న నేపథ్యంలో.. కేజీఎఫ్‌లో జంటగా కనిపించిన తాము ఈ సినిమాలో ప్రత్యర్థులుగా కనిపిస్తే ప్రేక్షకులు ఎలా తీసుకుంటారోనని ఆమె సందేహం వ్యక్తం చేశారు. అయితే యశ్ కోసం సీత పాత్రను వదులుకున్నారంటూ ప్రచారం మొదలైంది. కానీ మరో ఇంటర్వ్యూలో శ్రీనిధి శెట్టి అసలు విషయం స్పష్టం చేశారు. తాను సీత పాత్రను తిరస్కరించలేదని.. అసలు చిత్రబృందమే తనను ఎంపిక చేయలేదని శ్రీనిధి చెప్పారు. సీత పాత్రకు సాయి పల్లవి ఎంపిక కావడంపై కూడా సంతోషం వ్యక్తం చేశారు. దీంతో యశ్ కోసం ఆమె ఆ అవకాశాన్ని వదులుకున్నారనే ప్రచారంలో నిజం లేదని అర్థమైంది.



'ధర్మన్'లో శ్రీలీల..

ఇటు రజనీకాంత్‌తో, అటు ధనుష్‌తో.. యంగ్ బ్యూటీ కోలీవుడ్‌లో పాగా వేసినట్టేనా!



రజనీకాంత్ హీరోగా, కమల్ హాసన్ నిర్మాణంలో అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో తెరకెక్కుతున్న స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్ 'ధర్మన్'. ఇందులో రామ్ పోతినేని, రాశీ ఖన్నా, నయనతార, సిమ్రాన్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పుడీ క్రేజీ ప్రాజెక్ట్‌లో యంగ్ హీరోయిన్ శ్రీలీల కూడా భాగమయ్యారు. ఈ చిత్రంలో శ్రీలీల ఎంట్రీకి సంబంధించిన వీడియోను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఇప్పటికే ధనుష్ సరసన 'ఓం' సినిమాలో నటిస్తున్న శ్రీలీల.. 'ధర్మన్'లో రజనీతో స్క్రీన్ షేర్ చేసుకునే ఛాన్స్ అందుకున్నారు.సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ నిర్మిస్తున్న లేటెస్ట్ మూవీ 'ధర్మన్'. అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో పలువురు పాపులర్ స్టార్స్ నటిస్తున్నారు. టాలీవుడ్ హీరో రామ్ పోతినేని, నయనతార, రాశీ ఖన్నా, సిమ్రాన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పుడు యంగ్ బ్యూటీ శ్రీలీల కూడా ఈ సినిమాలో భాగమవుతున్నారు. 'ధర్మన్' సినిమాలో శ్రీలీల కూడా నటిస్తున్నారని ఆ మధ్య కొన్ని విజువల్స్ సోషల్ మీడియాలో లీక్ అయ్యాయి. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. హృదయాలను దోచుకునేందుకు వస్తోందంటూ మంగళవారం ఓ చిన్న గ్లింప్స్ తో ఆమె ఎంట్రీని కన్ఫార్మ్ చేశారు. ఇందులో శ్రీలీల పేరు ఎక్కడా ప్రస్తావించలేదు.. ఆమె లుక్‌ని రివీల్ చేయలేదు. కానీ ప్రీ లుక్ ప్రోమోలో ఆ కళ్లు చూసి శ్రీలీలే అని అందరికీ క్లారిటీ వచ్చేసింది. ఈ క్రమంలో ఇప్పుడు ఆమె పాత్రకు సంబంధించిన వీడియోని రిలీజ్ చేశారు.



మమితా బైజు అసలు పేరు ఏంటో తెలుసా..?..



మమితా బైజు.. ఇప్పుడు సౌత్‌ఇండియాలో ఈ పేరు ఒక సంచలనం. ప్రేమలు మూవీతో మలయాళీలతో పాటు తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ బ్యూటీ.. ఆ తర్వాత వరస సినిమాలతో దూసుకెళ్తోంది. ఇటీవల విశ్వనాథ్ అండ్ సన్స్, బెత్లెహోమ్ కుటుంబం యూనిట్‌తో భారీ విజయాలను అందుకుంది. ఈ ఏడాదిలో అత్యధిక హిట్లు అందుకున్న దక్షిణాది బ్యూటీ మమితనే. తాజాగా ఈ బ్యూటీ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకుంది. ఇండస్ట్రీ మొత్తం మార్మోగుతున్న మమిత అనే పేరు..తనది కాదని..ఓ పొరపాటు వల్ల అసలు పేరు మారిపోయి ఈ పేరు స్థిరపడిందని వెల్లడించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మమిత మాట్లాడుతూ... 'నేను పుట్టినప్పుడు అమ్మనాన్నలు పెట్టిన పేరు నమిత. కానీ బర్త్ సర్టిఫికెట్ నమోదు చేసే సమయంలో జరిగిన పొరపాటు వల్ల 'నమిత' కాస్తా 'మమిత'గా రాశారు. ఈ విషయాన్ని మా వాళ్లు నాలుగైదేళ్ల వరకు గమనించలేదు. చివరికి నన్ను స్కూల్‌లో జాయిన్ చేసినప్పుడు సర్టిఫికెట్‌లో పేరు చూసి షాక్ అయ్యారు. కాకపోతే అప్పటికే చాలా ఏళ్లు గడిచిపోవడంతో చేసేదేమీ లేక వాళ్లకి ఇష్టం లేకున్నా ఆ పేరునే కొనసాగించారు. అలా నా పేరు నమిత నుంచి మమితగా మారిపోయింది' అని మమిత చెప్పుకొచ్చింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.